# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ శుక్రవారం, 31 - జనవరి - 2025 సంపుటి : 16 సంచిక : 173 పేజీలు 08 వెల : 6/-




## రాష్ట్రంలో భయంకరమైన రోజులు

- కాంగ్రెస్ దుష్పరిపాలనతో తెలంగాణ వందేళ్లు వెనక్కి
- కాంగ్రెస్ చరిత్ర మొత్తం మోసాల చరిత్ర, దగా చరిత్ర
- తెలంగాణ దుస్థితిపై రాహుల్ గాంధీ ఎందుకు స్పందించడం లేదు..?
- విలేఖరుల సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

కాంగ్రెస్ పాలనతో రాష్ట్రంలో భయంకరమైన రోజులు వచ్చాయని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ దుష్పరిపాలన వల్ల తెలంగాణ వందేళ్లు వెనక్కివెళ్లి పరిస్థితి తలెత్తిందని చెప్పారు. అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, అబద్దాలతో సీఎం రేవంత్ రెడ్డి కాలం వెళ్లదీస్తున్నారని విరుచుకుపడ్డారు. అబద్ధం అద్దం ముందు నలబడితే రేవంత్ రెడ్డి బొమ్మ కనబడుతుందని ఎద్దేవా చేశారు. ప్రజలను మభ్యపెట్టి ఎక్కువకాలం పరిపాలించలేరని స్పష్టం చేశారు. అలవిగాని హామీలిచ్చి ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు. గురువారం నిజామాబాద్ జిల్లాలో పర్యటించిన ఎమ్మెల్సీ కవిత ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసీ తెలియక హామీలిచ్చామని స్వయంగా అసెంబ్లీ స్పీకర్ అన్నారని గుర్తు చేసన ఎమ్మెల్సీ కవిత... 130 ఏళ్ల చరిత్ర ఉన్నదని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఎలా మోసం చేస్తుందని ప్రశ్నించారు. చేతిలో ఎర్రబుక్కు

మిగతా 7లో..

## రిజర్వేషన్ల పెంపు తరువాతే
# స్థానిక ఎన్నికలు

### ఏఐసిసికి ఎంఎల్‌సి అభ్యర్థుల జాబితా ..అధిష్ఠానానిదే తుది నిర్ణయం

- హామీల అమలుపై ప్రజలను మోసం చేయం
- మీడియాతో చిట్‌చాట్‌లో పిసిసి చీఫ్ మహేశ్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రిజర్వేషన్ల పెంపు తర్వాత స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహిస్తామని టిపిసిసి చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ అన్నారు. అధికార యం త్రాంగం వల్ల పథకాలు కొంత క్షేత్రస్థాయిలోకి వెళ్లడం లేదని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హా మీల అమలుకు కొంత ఆలస్యం కావచ్చు కానీ, ప్రజల్ని మాత్రం మోసం చేయమని, బిఆర్ఎస్ మాదిరిగా అబద్దాలు చెప్పి చేతులు ఎత్తేయడం లేదని ఆయన అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్టిలో పెట్టుకొని పథకాల అమలు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో ఆయన చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భం గా పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక ఎమ్మెల్యేల అభిప్రాయ ప్రకారం ఉంటుందన్నారు. అభ్యర్థుల జాబితా ఇప్పటికే ఏఐసిసికి పంపించామని అధిష్టానానిదే తుది నిర్ణయమని ఆయన అన్నారు. అభ్యర్థుల ఎంపికపై వచ్చే నెల 3వ తేదీన సమావేశం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కుల సర్వే జరిగితే తమకు నష్టం జరుగుతుందని బిఆర్ఎస్, బిజెపిలు కుట్రలు చేశాయని, కానీ, కులగణన సంపూర్ణంగా పూర్తయిందని ఆయన పేర్కొన్నారు. కులగణన రిపోర్టుపై ఫిబ్రవరి 5వ తేదీన కేబినెట్ సబ్ కమిటీ సమావేశం ఉంటుందని ఆయన చెప్పారు.

### మా సోషల్ మీడియా టీమ్ కొంత వీక్ ఉంది

సిఎం రేవంత్ రెడ్డి తన నివాసం లేదా కమాండ్ కంట్రోల్ రూం నుంచే సమీక్షలు నిర్వహిస్తున్నారన్న బిఆర్ఎస్ విమర్శలను మహేశ్ కుమార్ గౌడ్ ఖండించారు. సమయాన్ని బట్టి సిఎం ఇంటి దగ్గర సమీక్ష చేస్తారని, అం దులో తప్పేముందని ఆయన ప్రశ్నించారు. సచివాల యం కూల్చి మళ్లీ కట్టాల్సిన అవసరం ఏమొచ్చిందో బిఆర్ఎస్ సమాధానం చెప్పాలన్నారు. తమ సోషల్ మీడి యా టీమ్ కొంత వీక్ ఉందని, దానిని పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ప్రజలు ఎవ రూ ఫాంహౌజ్ పాలన కోరుకోరని, మానువ్యూలెట్ సర్వే లు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

### వచ్చే నెలలో రాష్ట్రానికి రాహుల్ గాంధీ

ఫిబ్రవరి రెండో వారంలో సూర్యాపేట జిల్లాలో రాహుల్ గాంధీ సభ నిర్వహించబోతున్నామని మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. పటాన్‌చెరు కాంగ్రెస్ వివాదంపై కమిటీ నివేదిక ఇంకా రాలేదన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్ జాతీయ నాయకులు సోనియా గాంధీ,



ఖర్గే, రాహుల్ గాంధీ, సిఎం రేవంత్ రెడ్డి ఫొటోలు పెట్టుకుంటే బాగుటుందన్నారు. త్వరలో జరగబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీపై ఫోకస్ చేస్తున్నామని, మేయర్ పీఠం గెలుచుకుంటామ న్నారు. గురువారం జరిగిన జీహెచ్ఎంసీ మీటింగ్‌కు బిజెపి సభ్యులు బిక్షాటన చేస్తూ వచ్చారని ఆయన అన్నారు. కానీ, కేంద్రం నుంచి హైదరాబాద్‌కు నయా పైసా తీసుకురాని ఇద్దరు కేంద్ర మంత్రులు మన రాష్ట్రం లో ఉన్నారని ఆయన విమర్శించారు. కేంద్రం రాష్ట్రానికి నిధులు ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. సంవత్సర కాలంగా ప్రభుత్వ ఫలాలు అందరికీ అందుతున్నాయన్నారు.

## ముగిసిన వివి క్రికెట్ టోర్నమెంట్



5లో..



## ప్రజా సమస్యలు చర్చించాలి

- నిరుద్యోగం, ధరల పెరుగుదల, కుంభమేళా తొక్కిసలాట పై ప్రతిపక్షాలు పట్టు
- అన్ని పార్టీలూ సహకరించాలి : కిరణ్ రిజిజు
- సభలు సజావుగా జరిగేందుకు సిద్ధం : ప్రతిపక్షాలు
- ఆమోదం కోసం 16 బిల్లులు జాబితా
- నేటి నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు
- సభలను ప్రారంభించనున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

న్యూఢిల్లీ : ప్రజా సమస్యలపై చర్చించాలని ప్రతిపక్షాలు పట్టు బట్టాయి. దేశంలో నిరుద్యోగం, ధరలు పెరుగుదలతోపాటు కుంభమేళా తొక్కిసలాటపై చర్చకు డిమాండ్ చేశాయి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకు ముందు గురువారం పార్లమెంట్ అనెక్స్ భవనంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, కిరణ్ రిజిజు, జె.పి నడ్డా, అర్జున్ రామ్ మేఘ్వాల్, ఎల్.మురుగన్, కాంగ్రెస్ నేతలు జైరామ్ రమేశ్, కె సురేష్, గౌరవ్ గొగోరు, ప్రమోద్ తివారీ, టీఎంసీ ఎంపీలు సుదీప్ బందోపాధ్యాయ, డెరెక్ ఓబ్రెయిన్, డీఎంకే ఎంపీ టిఆర్ బాలు, ఎస్పీ ఎంపీ రామ్‌గోపాల్ యాదవ్, సీపీఐ(ఎం) ఎంపీలు కె.రాధాకృష్ణన్, జాన్ బ్రిట్టాస్, జేఎంఎం ఎంపీ మహువా మాంఝీ, ఎన్సీపీ (శరద్ పవార్) ఎంపీ ఫౌజియా ఖాన్, ఆర్ఎస్పీ ఎంపీ ఎన్.కె ప్రేమ్‌చంద్రన్, టీడీపీ ఎంపీలు బీదా మస్తాన్‌రావు, దగ్గుమల్ల ప్రసాదరావు, వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి, జనసేన ఎంపీ బాలశౌరి సహా వివిధ రాజకీయ పార్టీల నేతలు హాజరయ్యారు. ప్రభుత్వం సహకరిస్తే పార్లమెంటు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. ఇందుకు ప్రభుత్వం చొరవ చూపాలనీ, ఆర్థిక మందగమనం, ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటి అనేక సమస్యలపై చర్చ జరగాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. వక్ఫ్ బిల్లును పరిగణనలోకి తీసుకున్న జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జేపీసీ) నిబంధనలు పాటించకుండా నివేదికను రూపొందించడాన్ని కూడా ప్రతిపక్షాలు ప్రశ్నిం చాయి. జేపీసీ చైర్మెన్ ఏకపక్షంగా వ్యవహరించారని ఎత్తి చూపాయి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చకు కేటాయించిన రోజుల సంఖ్యపై పార్లమెంటరీ బులెటిన్‌ను ప్రచురించడంపై ప్రతిపక్ష నేతలు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

మిగతా 7లో..

# కుంభమేళాలో అగ్నిప్రమాదం..

- 15 గుడారాలు దగ్ధం.. తప్పిన ప్రాణనష్టం
- బుధవారం నాటి తొక్కిసలాట నేపథ్యంలో వాహనాల రాకపోకలపై నిషేధం
- వీవీఐపీ పాస్‌లు రద్దు చేసిన యోగి సర్కారు



మహాకుంభ్ నగర్ : ప్రయాగ్‌రాజ్‌లోని మహా కుంభమేళాలో మరో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. సెక్టార్-22 వెలుపల చమన్‌గంజ్ చౌకీ సమీపంలో గురువారం మధ్యాహ్నం జరిగిన ఈ ప్రమాదంలో దాదాపు 15 గుడారాలు ఆహుతయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. ఆ సమయంలో టెంట్ల లోపల ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. కుంభమేళా ప్రారంభమైన తర్వాత జరిగిన మూడో అగ్నిప్రమాదం ఇది. జనవరి 25న జరిగిన ప్రమాదంలో రెండు వాహనాలు దగ్ధం కాగా, అదే నెల 19న గ్యాస్ సిలిండరు పేలడంతో 18 టెంట్లు కాలిపోయాయి. ఇదిలాఉండగా, మౌని అమావాస్య సందర్భంగా తొక్కిసలాట జరిగిన నేపథ్యంలో యూపీ సర్కారు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కుంభమేళా ప్రాంతాన్ని 'నో వెహికల్ జోన్'గా ప్రకటించడంతోపాటు కఠిన భద్రతా చర్యలను అమల్లోకి తెచ్చింది. రద్దీని నివారించడానికి 30పాంటూన్ బ్రిడ్జిలను వన్‌వేగా మార్చారు. బుధవారం అర్ధరాత్రి అధికారులతో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ సమావేశమయ్యారు. వసంత పంచమి (ఫిబ్రవరి 3) రోజున అమృత స్నానాలు ఉన్నందున ఏర్పాట్లను పరిశీలించాలని సీఎస్, డీజీపీని సీఎం ఆదేశించారు. ప్రయాగ్‌రాజ్ పొరుగు జిల్లాల నుంచి వచ్చే వాహనాలు జిల్లా సరిహద్దుల్లోనే నిలిపివేయాలని, ఫిబ్రవరి 4వరకూ నగరంలోకి నాలుగు చక్రాల వాహనాల ప్రవేశంపై పూర్తిగా నిషేధం విధించారు. పాస్‌ల జారీ నిలిపివేయడంతోపాటు వాహనాల రాకపోకలపై నిషేధం అమలు చేయాలని ఆదేశించారు. కాగా, కుంభమేళాలో తొక్కిసలాట ఘటనపై యూపీ ప్రభుత్వం ముగ్గురు సభ్యులతో కూడిన జ్యుడీషియల్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. విశ్రాంత న్యాయమూర్తి హర్ష్‌కుమార్ నేతృత్వంలోని కమిషన్ నెలలోగా దర్యాప్తు పూర్తిచేసి నివేదిక సమర్పించనుంది. మాజీ డీజీపీ వీకే గుప్తా, విశ్రాంత ఐఏఎస్ డీకే సింగ్ సభ్యులుగా ఉంటారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## రాష్ట్రస్థాయి ఉత్తమ గాయకుడిగా ఎన్నికైన బొడ్డు నరేష్‌కి సన్మానం..



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

తెలంగాణ పీపుల్స్ మూమెంట్ వారు ఎంపిక చేసిన తెలంగాణ ఉద్యమ గాన కోకిల రాష్ట్ర స్థాయి అవార్డ్ కి ఎన్నికైన చింతకాని మండలం, బొప్పారం గ్రామానికి చెందిన బొడ్డు నరేష్ ని చింతకాని మండల బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యంలోఘనంగా సన్మానం చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు హాజరయ్యి మాట్లాడుతూ రానున్న రోజుల్లో మీ పాటలు ద్వారా యువకులని సమాజ సేవ కోసం,దేశం కోసం మోటివేట్ చేసేలా ఉండాలని మీకు ఎల్లప్పుడూ భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని అసెంబ్లీ కన్వీనర్ నాగేశ్వరావు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కుందం అనంత రెడ్డి,అనగాని రామారావు,ఇమ్మడి సత్యనారాయణ,చిర్ర నాగరాజు ,చింతల తాతారావు , యువ మోర్చా ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి గోపి , బక్క సత్యమూర్తి , చింతాల నరేష్ , పోతురాజు వెంకటేష్ , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో ప్రత్యక్షమైన చిరుత..

## శునకాన్ని ఎత్తుకెళ్లిన చిరుత.. ఘటన స్థలంలో ఆనవాళ్లు సేకరించిన ఫారెస్ట్ సిబ్బంది..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలో ఠాణాకలాన్ గ్రామశివారులో రెండు రోజుల క్రితం హల్చల్ చేసిన చిరుత మళ్ళీ జాన్కంపేట్ శివారులో హల్చల్ చేసింది. ఎడపల్లి మండలంలోని జాన్కం పేట్ గ్రామ శివారులోని పోలీస్ ట్రైనింగ్ సెంటర్ (సీటీసీ)లోకి వచ్చి అలజడి సృష్టించింది.బుధవారం రాత్రి ట్రైనింగ్ సెంటర్ లోకి వచ్చిన చిరుతను చూసి కుక్కలు అరవడంతో బయటకు వచ్చిన హెూంగార్డు సాయిలు కు చిరుత కనబడింది దీంతో భయభ్రాంతులకు లోనైన ఆయన సెక్యూరిటీ రూంలోకి వెళ్ళి డోర్ వేసుకొన్నారు. చిరుత ఓ కుక్కపిల్లను నోట కరుచుకొని వెళ్లిపోయినట్లు హెూంగార్డు సాయిలు తెలిపారు.ఇదిలా ఉండగా పోలీస్ ఉన్నతధికారుల పిర్యాదు మేరకు గురువారం ఫారెస్ట్ రేంజ్ఆఫీసర్ సంజయ్ గౌడ్ తన సిబ్బందితో ఘటన స్థలాన్ని పరిశీలించారు. స్థానిక సిబ్బందితో వివరాలు సేకరించారు. చిరుత కాలి ముద్రలు పరిశీలించి చిరుత పులిగా నిర్ధారించారు.ఈ సందర్భంగా ఎఫ్ఆర్వో సంజయ్ గౌడ్ మాట్లాడుతూ...సీటీసీ చుట్టు ప్రాంతం మొత్తం అటవీ ప్రాంతం కావడంతో ఆవైపుగా వచ్చి ఉండొొచ్చని, చిరుతలు, ఎలుగుబంటి లు సైతం తమ ఆహారం కోసం ఉదయం, సాయంత్రం సమయంలో తిరుగుతూ ఉంటాయన్నారు. ఆయా సమయాల్లో ఒక్కొక్కరుగా కాకుండా గుంపులుగా వెళ్లాలని సూచించారు.వారం రోజుల పాటు తమ సిబ్బంది సాయంత్రం సమయాల్లో ఘస్తీ నిర్వహిస్తారన్నారు. ఎఫ్ఆర్వో వెంట సీటీసీ ఇన్స్పెక్టర్ శివరాం,సెక్షన్ ఆఫీసర్ ప్రతాప్, బీట్ ఆఫీసర్లు తదితరులు ఉన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల వితరణ



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి షేక్ మీరా సాహెబ్ 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు వితరణ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించి తల్లిదండ్రులకు పాఠశాలకు గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని అన్నారు.పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు మీరా సాహెబ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చిరంజీవి నాయుడు ఉపాధ్యాయులు బిక్షం, నయింపాషా,కిషోర్,సుగుణ శిరోమణి, శ్రీదేవి, గీత, వరలక్ష్మి పూర్వ విద్యార్థులు దేశబోయిన సురేష్, సోమగాని నవీన్ పాల్గొన్నారు.

# గాలిలోనే హెలికాప్టర్, విమానం ఢీ



అమెరికా రాజధాని వాషింగ్టన్ సమీపంలోని రొనాల్డ్ రీగన్ నేషనల్ ఎయిర్ పోర్టులో ప్యాసింజర్ విమానం, మిలిటరీ హెలికాప్టర్ ఢీకొన్నాయి. విమానంలో ప్రయాణిస్తున్న 64 మంది, హెలికాప్టర్‌లో ఉన్న ముగ్గురు మొత్తం 67 మంది ప్రాణాలు కోల్పోయారు. గత 24 ఏళ్లలో అమెరికాలో ఇదే అతి పెద్దప్రమాదమని అధికారులు చెబుతున్నారు. కాన్సాస్ లోని విచిటా నుంచి బయలుదేరిన పీఎస్ఏ ఎయిర్‌లైన్స్‌కు చెందిన బాంబార్డియర్ సిజెఆర్ 700 విమానం ల్యాండింగ్ అవుతుండగా, సీకోర్స్ హెచ్60 హెలికాప్టర్‌ను ఢీకొట్టింది. అనంతరం పక్కనే ఉన్న పొటోమాక్ నదిలో పడిపోయింది. ఇంతవరకు ఈ నది లోంచి 28 మృతదేహాలను వెలికి తీశారు. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం రాత్రి 8.30 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం సంభవించింది. అమెరికన్ ఎయిర్‌లైన్స్ కు చెందిన ఈ విమానాన్ని స్థానికంగా పీఎస్ఏ ఎయిర్‌లైన్స్ నిర్వహిస్తోంది. ప్రమాదానికి గురైన బ్లాక్ హాక్ హెలికాప్టర్‌ను శిక్షణకు వాడుతున్నట్టు అమెరికా సైనికవర్గాలు ధ్రువీకరించాయి. విమానం ఢీకొన్న సమయంలో కూడా అందులో శిక్షణ ఇస్తున్నట్టు తేలింది. ఇది 12 వ ఏవియేషన్ బెటాలియన్‌కు చెందినదిగా తేలింది. హెలికాప్టర్ ఢీకొనడంతో అమెరికన్ ఈగల్ ఫైట్ 5342 రెండు ముక్కలుగా విరిగిపోయి కూలిపోయినట్టు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. మరోవైపు హెలికాప్టర్ తలకిందులుగా పడినట్టు పేర్కొన్నారు. ఈ బ్లాక్‌హాక్ వర్జీనియాలో పోర్ట్ బెల్వోయి స్థావరం నుంచి సైనికులతో వస్తున్నట్టు గుర్తించారు.సంఘటన సమయంలో విమానంలో 60 మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బంది ఉన్నారు. ఇక హెలికాప్టర్‌లో ముగ్గురు సైనికులు ఉన్నారని, వీఐపీలు ఎవరూ లేరని రక్షణశాఖ అధికారులు తెలిపారు. వీరి గురించి గాలింపు చర్యలు ప్రారంభించారు. నదిపై నుంచి విమానం, హెలికాప్టర్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంపై నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీబోర్డు ఎన్‌టీఎస్ నేతృత్వంలో ఎఫ్ఏఏ దర్యాప్తు చేస్తోంది. ప్రస్తుతం 300 మంది సహాయక చర్యల్లో పాల్గొన్నారు. అతిశీతల వాతావరణం, తీవ్రమైన ఈదురు గాలుల వల్ల సహాయకచర్యలకు అంతరాయం కలుగుతోందని వాషింగ్టన్ ఫైర్ అండ్ ఇఎంఎస్ చీఫ్ జాన్ ఏ డోనెల్లీ గురువారం విలేకరుల సమావేశంలో తెలియజేశారు. పొటోమాక్ నది దాదాపు 8 అడుగుల లోతులో ఉంటుంది. ఢీకొన్న తరువాత విమానం అందులో కుప్ప కూలింది. విమానం తలకిందులుగా నది అడుగుభాగంలో కూరుకుపోయిందని, అక్కడికి దగ్గర లోనే హెలికాప్టర్ శకలాలను గుర్తించామని సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్న జాన్ డొన్నెలీ తెలిపారు.

### ప్రమాదంపై ట్రంప్ వాకబు

“ విమానాశ్రయానికి వెళ్లే దారిలో విమానం సరైన దిశలో ఉంది. కానీ హెలికాప్టర్ చాలా సేపు నేరుగా విమానం వైపు వెళ్లింది. ఆకాశం నిర్మలంగా ఉంది. విమానం లైట్లన్నీ వెలుగుతున్నాయి. కానీ హెలికాప్టర్ కిందకో, మీదికో , పక్కకో ఎందుకు వెళ్లలేదు. విమానాన్ని చూశారా అని అడిగే బదులు ఏం చేయాలో కంట్రోల్ రూమ్‌లోని సిబ్బంది ఎందుకు చెప్పలేదు. ఇది పూర్తిగా నివారించదగ్గ ప్రమాదం. ఇలా జరగడం ఏమాత్రం సరిగాలేదు. అని ట్రంప్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. విమానం ల్యాండింగ్‌కు ఏటీసీ క్లియరెన్స్ ఇవ్వగా, సరిగ్గా అదే సమయానికి ఓ మిలిటరీ హెలికాప్టర్ ఆ మార్గం లోకి వచ్చింది. దీంతో అప్రమత్తమైన ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ హెలికాప్టర్‌కు సమాచారం ఇచ్చారు. “ మీ ముందు విమానం వస్తోంది కన్పిస్తుందా ’ ’ అని అడిగారు. కొన్ని క్షణాల్లోనే మరో రేడియో కాల్‌ను పంపించారు. ఆ తర్వాత కేవలం 30 సెకన్ల లోనే ఆ రెండూ ఢీకొన్నట్టు శబ్దం వినిపించింది. ఆ సమయంలో రెండింటిలో కలిపి 67 మంది ఉన్నారు.

### గాలింపు చర్యలను పర్యవేక్షిస్తున్న ట్రంప్

ఈ ప్రమాదంలో గాలింపు చర్యలను పర్యవేక్షిస్తానని స్వయంగా ట్రంప్ వెల్లడించారు. ఎప్పటికప్పుడు సమాచారం తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు రీగన్ ఎయిర్‌పోర్టు కార్యకలాపాలను సస్పెండ్ చేశారు. అక్కడికి రావలసిన విమానాలను మరో చోటికి మళ్లించారు. అమెరికా లోనే అత్యంత రద్దీ రన్‌వే రీగన్ ఎయిర్‌పోర్టు లోనే ఉంది. దీనిపై నుంచి నిత్యం సగటున 800 విమానాలు టేకాప్ అవుతాయని ఎన్‌బీసీ న్యూస్ పేర్కొంది.

### బాధితులకు హైపోథెర్మియా ముప్పు

విమానశకలాలు పడిన పోటోమాక్ నదిలో ఉష్ణోగ్రతలు 1 నుంచి 2సెల్సియస్ వరకు ఉండవచ్చని అక్కడి నేషనల్ వెదర్ సర్వీస్ పేర్కొంది. దీనివల్ల ఒక్కసారిగా బాధితుల శరీరాలు కోల్డ్ షాక్‌కు గురికావచ్చని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల హైపోథెర్మియా ముప్పు ఎదురుకావచ్చని చెబుతున్నారు. హృదయ స్పందన, రక్తపోటులో తీవ్రమైన మార్పులు ఏర్పడతాయని అంటున్నారు.

## పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసిన మండల నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

రెవెన్యూ మరియు గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని హైదరాబాదులో క్యాంప్ ఆఫీస్ మర్యాదపూర్వకంగా కలచి పలు సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నెబోయిన సీతారామయ్య, తూమాటి సుధాకర్ రెడ్డి , పాల్గొన్నారు.


## రాఘవులకు నివాళులర్పించిన బిజెపి నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

తిమ్మినేనిపాలెం బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు గోదా మంగయ్య తాత గోదా రాఘవులు పెద్దకర్మకి హాజరయ్యి బిజెపి మండల నాయకులు హాజరై పూలమాలలు వేసి పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ ఇంచార్జ్ ఎల్లూరి నాగేశ్వరావు మండల అధ్యక్షులు కొండా గోపి, కోరిపల్లి శ్రీను,కుందం అనంత రెడ్డి , అనగాని రామారావు , ఇమ్మడి సత్యనారాయణ , చిర్ర నాగరాజు , చింతల తాతారావు , యువ మోర్చా ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి గోపి , బక్క సత్యమూర్తి , చింతాల నరేష్ గారు, పోతురాజు వెంకటేష్ గారు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మరీదు చిత్రపటానికి నివాళులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నాగులవంచ హైస్కూల్లో సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేసి రిటైర్మెంట్ పొంది అనారోగ్యంతో మరణించిన గురువు మరీదు సత్యనారాయణ దశదిన కర్మకు హాజరై ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన పాతర్లపాడు గ్రామ శిష్యులు బి ప్రసాద్ రావు, తేలుకుంట్ల శ్రీనివాసరావు, మద్దినేని నాగేశ్వరరావు ,పొలం కొండ రామారావు తదితరులు.

## వేములపల్లి కిరణ్ కుమార్ వర్ధంతి సభను విజయవంతం చేయండి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలో కోటగల్లి ఎన్ఆర్ భవన్ లో సాయంత్రం 4 గంటలకు వేములపల్లి కిరణ్ కుమార్ 34వ వర్ధంతి సభ నిర్వహించబడుతుందని వర్ధంతి సభను విజయవంతం చేయాలని పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు వనమాల సత్యం కోరారు.ఈ సందర్భంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిజాంబాద్ నగరంలో కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్లో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా పి.వై.ఎల్ జిల్లా తొలి కన్వీనర్ కామ్రేడ్ కిరణ్ కుమార్ జిల్లాలో మట్కా మరియు గుట్కాలకు వ్యతిరేకంగా పోరాటాన్ని మొదలుపెట్టి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం గుట్కానీ నిషేధించే నిర్ణయాన్ని తీసుకునే విధంగా పోరాటాన్ని నడిపారని, యువత చెడు మార్గంలో ప్రయాణించకుండా గ్రామాలలో క్రీడా పోటీలు కిరణ్ కుమార్ నిర్వహించారని,ఆయన పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం కావాలని అన్నారు. వేములపల్లి కుమార్ 34 వ వర్ధంతి సభను జిల్లా ప్రజానీకం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు గొంట్యాల రమేష్, శివకుమార్, జన్నారపు రాజేశ్వర్, దేవిక, భాస్కర్, రాజు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు చర్చించాలి

(మొదటి పేజీ తరువాయి)..

ఇది బిజినెస్ అడ్వైజరీ కమిటీ(బీఏసీ) ప్రత్యేక హక్కు అని అన్నారు. ప్రభుత్వం పార్లమెంటరీ కమిటీలను రాజకీయం చేసిందనీ, తన మెజారిటీని ఉపయోగించి తన ఎజెండాను ముందుకు తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తోందని ప్రతిపక్ష పార్టీలు విమర్శించాయి. ప్రభుత్వం పార్లమెంటరీ ప్యానెల్స్‌లో తన ఎజెండాను అమలు చేస్తోందనీ, బీఏసీ సమావేశాల్లో హౌస్ బిజినెస్‌ను ఖరారు చేసే పార్లమెంటరీ విధానాన్ని నిర్లక్ష్యం చేస్తోందని ప్రతిపక్ష పార్టీలు ఆరోపించాయి. బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం కుంభమేళాను రాజకీయం చేసిందనీ, సామా న్యుడి ప్రాణాలను బలిగొంటు న్నదని విమర్శించాయి. ఈ కార్యక్రమంలో వీఐపీ సంస్కృతితో సామాన్యులకు ఇబ్బందు లను సృష్టిస్తోందని అఖిలపక్ష సమావేశంలో ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి

## భార్యపై అనుమానంతో హత్య...

- ఆత్మహత్యగా చిత్రీకరించే యత్నం చేసిన భర్త..
- రెంజల్ మండలంలో చోటుచేసుకొన్న దారుణం..
- పోలీసుల విచారణలో నేరం ఒప్పుకొన్న భర్త..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్





నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలంలో దారుణం చోటు చేసుకొంది. భార్యపై అను మానంతో భర్తె హత్యకు పాల్పడ్డాడు. అను మానమే పెను భూతమై భార్యను భర్త దారుణంగా హతమార్చిన ఘటన చోటు చేసుకొంది. వివరాలిలా ఉన్నాయి.. నిజామా బాదు జిల్లా రెంజల్ మండలం బోర్గాం గ్రామ వాసి పోతన్నకు, స్వర్ణ(38) లకు గత 15 ఏండ్ల కింద వివాహమైంది. అయితే స్వర్ణపై అనుమానంతో భర్త పోతన్న గొంతు నులిమి హత్యచేసి చెరువులో పడేసి ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశాడని తెలిపారు.వారి కుటుంబ సభ్యుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకుని మృతదేహన్ని వెలికి తీసారు.భర్త పోతన్నపై అనుమానం వ్యక్తం చేసి అదుపులోకి తీసుకోవడంతో తానే హత్య చేసినట్లు ఒప్పుకోవడం జరిగిందన్నారు. భార్యపై అనుమానం పెంచుకున్న పోతన్న ఎలాగైన కడతేర్చాలన్న ఉద్దేశంతో మంగళవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో గొంతు నులిమి హతమార్చి చెరువులో పడవేశారని పోలీసులు తెలిపారు. మృతదేహన్ని పోస్టుమార్టం కోసం జిల్లా ఆసుపత్రికి తరలించి భర్త పోతన్నను పోలీసులు అదుపులో తీసుకున్నారు.మృతురాలికి ఇద్దరు అమ్మాయిలు, ఒక అబ్బాయి ఉన్నారు.

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
31-01-2025
3

# మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివి

**నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కేశ వేణు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జాతిపిత మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కేశ వేణు అన్నారు. భారత జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ భవన్ లో నిజామాబాద్ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కేశ వేణు ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గాంధీ చౌక్ వద్ద గల గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం తేవడంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంతో కీలకమని, శాంతియుతంగా ప్రేమను అందిస్తూనే దేశానికి స్వాతంత్ర్యం తీసుకు వచ్చిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని ఆయన అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి దేశ పౌరులకు



ఆదర్శంగా నిలిచిన మహాత్మా గాంధీ జీవిత చరిత్రను కనుమరుగు చేసే విధంగా ప్రస్తుతం దేశంలో బిజెపి ప్రభుత్వం చూస్తుందని, పిల్లలు చదువుకునే పుస్తకాల నుంచి మహాత్మా గాంధీ జీవిత చరిత్రను తీసేసి ప్రయత్నం చేస్తున్నారని కానీ మహాత్మా గాంధీ జీవితం పిల్లలు ఎంతో స్ఫూర్తిదాయకం అని ఆయన అన్నారు. ఆర్ఎస్ఎస్ బావజాలాలు కలిగిన గాడ్సే మహాత్మా గాంధీని చంపితే అదే ఆర్ఎస్ఎస్ భావజాలాలను కలిగిన బిజెపి గాడ్సేను గొప్ప వ్యక్తిగా చిత్రీకరిస్తూ మహాత్మా గాంధీ కీర్తిని తగ్గించే ప్రయత్నం చేస్తున్నారని కానీ ఆకాశం పై ఉమ్మివేస్తే అది వారిపైనే పడుతుంది అని బిజెపి నాయకులు గుర్తుంచుకోవాలని, మహాత్మా గాంధీ ఆలోచనలు సేవలు ఆయన చేసిన మంచి పనులు ఎన్నటికీ దేశ ప్రజలు మరిచిపోరని దేశ యువకులు మహాత్మా గాంధీ ఆలోచనలను అందిపుచ్చుకొని ముందుకు వెళ్లాలని, మహాత్మా గాంధీకి మరొకసారి కేశవ వేణు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వేణు రాజ్, జిల్లా సేవదళ అధ్యక్షుడు సంతోష్, జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈసా, నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి, నగర ఎస్టీ అధ్యక్షుడు జాదవ్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ సాయిలు, అవీన్, మహిళా కాంగ్రెస్ నాయకులు పోల ఉష, గాజుల సుజాత, మలైకా బేగం, లవంగ ప్రమోద్, ఆకుల మహేందర్, కోనేరు విజయలక్ష్మి, ఆశబీ, ఆడే ప్రవీణ్ కుమార్, అపర్ణ, విజయ రాణి, ముష్ణ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# బిచ్కుంద లో ఇద్దరూ వ్యక్తులు అదృశ్యం.. కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని బిచ్కుంద మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు వ్యక్తులు అదృశ్యం నికి గురైనట్లు వారి ఆచూకీ ఇప్పటివరకు లభించలేదని బిచ్కుంద పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. వారు వెల్లడించిన వివరాల మేరకుబాన్సువాడ డబుల్ బెడ్హౌొండ్ల సాయిలు బాన్సువాడలోని డబల్ బెడ్ రూమ్ కాలనీ అను వ్యక్తి కథగావ్ గ్రామంలో లో ఉన్న తన అక్క సావిత్రి వాళ్ళ ఇంటికి ఫంక్షన్ కి వెళ్లి తిరిగి బాన్సువాడ లోని డబల్ బెడ్ రూమ్ కాలనీ ఇంటికి తిరిగి రాలేదనీ సాయిలు భార్య అనితకు ప్రశ్నించగాహోఇంటికి రాలేదు అని తెలిపినట్లు మరో వ్యక్తి అయినటువంటి మేదరి బాలరాజ్హోపుల్కల్ గ్రామం , బిచ్కుంద మండలం కామారెడ్డి జిల్లా వాసి ప్రస్తుత నివాసం షాపూర్ హైదరాబాద్ సదరు వ్యక్తి తల్లిదండ్రులు పుల్కల్ గ్రామంలో నివసిస్తున్నారు. తల్లిదండ్రుల వద్దకు హోలీ పండుగ కోసం 20 రోజుల ముందుహో షాపూర్ వచ్చినట్లు, పుల్కల్ గ్రామానికి వెళ్తానని చెప్పి బాలరాజు ఇంటికి వెళ్లకుండా అదృశ్యమయ్యారు. ఈ రెండు కేసులు బిచ్కుంద పోలీస్ స్టేషన్లో నమోదు అయ్యాయి. అదృశ్యం కేసు కింద పోలీసులు నమోదు చేశారు.

# జారండ్ వెళ్లి తిరిగి వస్తుండగా యువకులు అదృశ్యం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని ఏఆర్పి క్యాంప్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఉపాధి కోసం జారండ్ వెళ్లి తిరిగి వస్తుండగా అదృశ్య మయ్యారు. ఏఆర్పి క్యాంప్ గ్రామానికి చెందిన చల్లా మహేందర్, నీలి నరేష్ అనే ఇద్దరు యువకులు నెల రోజుల క్రితం ఉపాది కోసం జార్కండ్ రాష్ట్రంకు వెళ్ళారు. గత 7రోజుల క్రితం ఇంటికి తిరిగి వస్తున్నట్లు ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఈక్రమంలో వారం రోజులైనా ఇంటికి తిరిగి రాకపోవడంతో వారికి ఫోన్ చేయగా ఇద్దరు వ్యక్తుల ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి వున్నాయి దీంతో ఇరువురు మహేందర్, నరేష్ లు అదృశ్య మయ్యారని భావించి గురువారం కుటుంబ సభ్యులు ఎడపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.

# భద్రాచలంలో జరిగే పిడిఎస్‌యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ని విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఫిబ్రవరి 4, 5 తేదీల్లో భద్రాచలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరుగు పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని తెలంగాణ యూనివర్సిటీ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల ముందు వాల్ పోస్టర్స్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా పి.డి.ఎస్.యు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం. నరేందర్, డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ... దేశంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్య రంగా అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 7500 కోట్ల రూపాయల స్కాలర్షిప్,ఫీజు రియం బర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో లక్షలాదిమంది పేద విద్యార్థులు ఆర్థికపరమైన అవస్థలు పడుతున్నారని తెలిపారు. కేంద్రంలో నరేంద్ర మోడీ, యుజిసి అధికారులు రాష్ట్రాలలోని ప్రభుత్వ యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే సంస్కరణలు తీసుకు వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.




కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ పాటించకుండా దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల విద్యార్థులను మోసం చేస్తున్నారని తెలిపారు. విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను శాశ్వత ప్రతిపాదన భర్తీ చేయాలని, పీహెచ్డీ అడ్మిషన్ పొందిన పరిశోధక విద్యార్థులందరికీ ఫెలోషిప్ ఇవ్వాలని, హాస్టల్స్‌లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్య రంగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువస్తున్న విద్యార్థి వ్యతిరేక సంస్కరణలపై రాష్ట్ర జనరల్ కౌన్సిల్లో విద్యార్థి ప్రతినిధుల సమక్షంలో సమగ్రంగా చర్చించి, ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవడానికి భవిష్యత్ కార్యాచరణను ప్రకటించటం జరుగుతుందని తెలిపారు. పి.డి. ఎస్.యు. రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఈసం నారాయణ ప్రారంభిస్తారని,"మతోన్మాద ఫాసిజం విద్యార్థులపై దాని ప్రభావం" అనే అంశాన్ని ఆంధ్ర ప్రదేశ్ విద్యా పరిరక్షణ కమిటీ అధ్యక్షులు రమేష్ పట్నాయక్ బోధిస్తారని, "జాతీయ ఉద్యమంలో విప్లవ విద్యార్థుల పాత్ర" అనే అంశాన్ని పి.డి.ఎస్. యు.మాజీ రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల అశోక్ బోధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్. యు. నిజామబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్. అనిల్ కుమార్, కోశాధికారి నిఖిల్, జిల్లా నాయకులు వినోద్, నాగేష్, సునీల్, సంతోష్, ప్రసాద్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జూనియర్ రెడ్ క్రాస్ కార్యవర్గ సమావేశం




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాదు జిల్లా లోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాద్యాలుతో జిల్లా లో రెడ్ క్రాస్ కార్యాలయంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బుస్స ఆంజనేయులు ఆధ్వర్యంలో జ్యోతిబా ఫూలే పాఠశాల, జూనియర్, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ లతో, ఆర్ సి ఓ తో జూనియర్ రెడ్ క్రోస్ క్లబ్ లు ఏర్పాటు చేశారు. జె ఆర్ సి ద్వారా పిల్లలకు చిన్నప్పటి నుంచే సేవా భావం, సేవా కార్యక్రమాలు అలవాటు చెయ్యాలని, పరిశుభ్రత పై గ్రామాల్లో అవగాహన కల్పించాలని చెర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తోట రాజశేఖర్, జిల్లా సెక్రటరీ అరుణ్ బాబు, ఆర్ సి ఓ, ప్రిన్సిపాల్లు, పి ఆర్ ఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


# రాష్ట్రస్థాయి సపక్ తక్రాలో లాస్య శ్రీ ప్రతిభ




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

మోపాల్ గ్రామ శివారులో గల ప్రెసిడెన్సి ఉన్నత పాఠశాల విద్యార్థి బదావత్ లాస్య శ్రీ 'సెపక్ తక్రా' 68వ జాతీయ స్థాయి ఆటల పోటీలో పాల్గొని తన ప్రతిభ కనపరిచింది. ఈ టోర్నమెంట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని విజయవాడలో జరిగాయి. లాస్య శ్రీ చూపిన ప్రతిభను పాఠశాల డైరెక్టర్ నల్ల శ్రావ్య అభినందించారు. చైర్మన్ శమంతా ఇలాంటి ఆటలు ఆడడం వల్ల విద్యార్థుల్లో ఐకమత్యం, పోటీ తత్వం పెరుగుతుందని, విద్యార్థుల వికాసానికి బంగారు బాట కాగలవని అభినందించారు. పాఠశాల ప్రిన్సిపల్ పవన కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్, లక్ష్మణ్, జ్యోతి ఉపాధ్యాయులు అభినందించారు.

# బీసీ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ..



టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ:

హైదరాబాద్ ఇందిరాపార్కు ధర్నాచౌక్ లో జరిగిన బీసీ విద్యార్థి సమర శంఖారావం కార్యక్రమంలో బీసీ సంఘం క్యాలెండర్ ని ఆవిష్కరించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్,తెలంగాణ శాషనసభ మాజీ స్పీకర్ మధుసూధనాచారి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజ్,సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వనం గంగాధర్, నియోజకవర్గ అధ్యక్షులు ఇందూరి సంజీవ్, సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్, విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు విక్రమ్ గౌడ్,విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహేష్ యాదవ్,గణేష్ చారి, మనిమంజరి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ర్యాంకు సాధించిన విద్యార్థి గాయత్రి




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

జిల్లా కేంద్రంలోని శ్రీరామ గార్డెన్ లో రోడ్డు భద్రత అవగాహన సదస్సు కార్యక్రమంలో భాగంగా రోడ్ సేఫ్టీ, సోషల్ రెస్పాన్సిబిలిటీ పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో సాలురా మండల కేంద్రంలోని ప్రజ్ఞ శ్రీ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జంగం గాయత్రి జిల్లా స్థాయి 2వ ర్యాంకును సాధించి సత్తా చాటింది. విద్యార్థినికి జిల్లా డిటిఓ దుర్గా ప్రమీల అభినందిస్తూ మెమెంటో పురస్కారాన్ని అందజేశారు. ఇందుకు పాఠశాల కరస్పాండెంట్ రాజు,పాఠశాల ఉపాధ్యాయ బృందం,గ్రామ పెద్దలు విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉద్యోగికి ఎప్పుడు నీరాజనాలు ఉంటాయి

**జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో నాగ పద్మజ, జిపిఎఫ్ సూపర్డెంట్ రాజ్యలక్ష్మి.**



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ఏ ప్రభుత్వ ఉద్యోగి అయిన తన విధిని సంపూర్ణంగా నిర్వర్తించినప్పుడు ఉద్యోగులతో పాటు ప్రజలు కూడా అతనికి నీరాజనాలు పడతారని జిల్లా పరిషత్ ఉప ముఖ్య నిర్వహణ అధికారి నాగ పద్మజ, జిల్లా పరిషత్ జిపిఎఫ్ సూపర్డెంట్ రాజ్యలక్ష్మి తెలిపారు. వారు ఎంపీడీవో రామయ్య పదవీ విరమణ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఎక్కడ పని చేసినా రామయ్య నిబద్ధతతో పనిచేస్తారని వారు కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది, మండల అధికారులు ,యోగ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తాజా, మాజీ ప్రతినిధులు రామయ్యను సన్మానించారు.

# పిట్లం ఎంపీఓ యాదగిరి పదవి విరమణ

టైమ్స్ ఆఫ్ వార్త,పిట్లం



పిట్లం మండల కేంద్రంలో సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి మండల అభివృద్ధి అధికారి కమలాకర్ అన్నారు మండల పంచాయతీ అధికారి యాదగిరికి పదవి విరమణ కార్య క్రమంనీ పూల మాలలు వేసి శాలువాతో సన్మానాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బలరాం, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య అమరవీరులకు ఘన నివాళులు

**ఐ.డీ.ఓ.సీ లో సంస్మరణ దినోత్సవం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్





దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులను స్మరించుకుంటూ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో గురువారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నేతృత్వంలో సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు,ఉద్యోగులు పాల్గొని స్వాతంత్రోద్యమ అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తామనే సంకల్పాన్ని చాటుతూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్,కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్,అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# బడి బయట విద్యార్థిని కస్తూర్బా పాఠశాలలో చేర్పించిన సిఆర్పి శ్రీధర్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం

నిజాంసాగర్ మండలం మాగి హ్యాబిటేషన్ పరిధిలో గురువారంనాడు కస్తూరిబా బాలికల పాఠశాలలో 9వ తరగతి లో బడి మానివేసిన వెన్నెల అనే విద్యార్థిని బడిలో సి ఆర్ పి శ్రీధర్ కుమార్ చేర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలు ఎవరైనా చదువు మధ్యలో మానేసినట్లయితే వారికి కస్తూర్బా బాలిక పాఠశాలలో ప్రత్యేకంగా అడ్మిషన్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. గ్రామాలలో ఇంకా ఎవరైనా బాలికలు కానీ బాలురు కానీ చదువుకోకుండా ఉన్నట్లయితే వారి వివరాలను మండల విద్యాధికారికి గాని స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కు గాని సీఆర్పీలకు గాని తెలియపరచాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు : ఎస్ఐ రాజు




టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం

పిట్లం మండలంలోని ఛత్రపతి శివాజీ చౌరస్తాలో గురువారం ఎస్సై రాజు ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించినట్లు ఏఎస్సై లింబాద్రి తెలిపారు. ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని సూచించారు ద్విచక్ర దారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని వాహనాలకు సంబంధించిన పత్రాలను వెంట పెట్టుకోవాలని సూచించారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
31-01-2025


# నకిలీ గాంధీల మాటలు నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోయారు





- ఆరు గ్యారంటీలు..420 హామీలకు..నేటితో420 రోజులు
- తెలంగాణలో కాంగ్రెస్ చార్ సో బీస్ పాలన
- 420 హామీలు అమలు చేయాలని.. గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

నకిలీ గాంధీల మాటలు నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోయారని అసలైన గాంధీ గారు కాంగ్రెస్ పార్టీకి ఇప్పటికైనా జ్ఞానోదయం కలగాలని.. గాంధీ వర్ధంతి సందర్భంగా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని గాంధీ విగ్రహానికి భిఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినప్పటికీ హామీలు అమలు చేయలేదని, కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు నెరవేర్చనందుకు గురువారం సదాశివనగర్ మండలంలోని గ్రామాల్లో గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి బిఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఇచ్చింది ఆరు గ్యారెంటీలు కాదని.. 420 హామీలని మండిపడ్డారు. ఇచ్చిన హామీలు నెరవేర్చేదాక విడిచిపెట్టమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సార్సోబీస్ పాలన కొనసాగిస్తుందని ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 420 రోజులైనా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని విమర్శించారు. గ్రామాల్లోని రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని, రైతు భరోసా రాలేదని ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. ప్రజా పాలన, గ్రామసభల, సర్వేల పేరుతో కాలయాపన చేసింది తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని మండిపడ్డారు. ప్రజలను మోసం చేసిన ప్రభుత్వాన్ని గ్రామసభల్లో అధికారులను నిలదీసిన సంగతిని గుర్తు చేశారు. ప్రజలకు మళ్లీ పాత రోజులు గుర్తుకొస్తున్నాయని కేసీఆర్ ని కోరుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల పట్ల చిత్తశుద్ధితో ఇచ్చిన గ్యారంటీలు హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు

# స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రహదారి ప్రమాదాలు, తలసేమియా, గర్భిణులు, అత్యవసర సమయాలలో రక్తం అవసరం ఉన్న వారి సంక్షేమం కోసం స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని టి కన్వెన్షన్ హాల్లో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదానం కంటి పరీక్షల శిబిరానికి డిసిపి ఏ భాస్కర్ ఐపిఎస్, జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్, ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రారెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రమాదాలు, అత్యవసర సమయాలలో రక్తం కావలసిన వారి సంక్షేమం కోసం స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. అన్ని దానాలలో కన్నా రక్తదానం చాలా గొప్పదని, ఒకరి ప్రాణాలు కాపాడటం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని అన్నారు. 40 సంవత్సరాలు వయస్సు దాటిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని, ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడం డ్రైవర్ల బాధ్యత అని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణలో తమ వంతు పాత్ర పోషించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు, ఇతర వాహనాల చోధకులు సీట్బెల్ట్ తప్పనిసరిగా పాటించాలని, కూడళ్ళ వద్ద సిగ్నల్స్ ను తప్పనిసరిగా అనుసరించాలని, నియంత్రిత వేగంతో వాహనాన్ని నడపాలని సూచించారు. వాహనం నడిపే సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని, మద్యం సేవించి వాహనం నడుపకూడదని, వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు. ప్రభుత్వం రోడ్డు ప్రమాదాల నివారణకు అనేక చర్యలు తీసుకుంటుందని, వేగ నిరోధకాలతో పాటు వాహనదారులు అర్థమయ్యే విధంగా ప్రమాద ప్రాంతాలు, మూలమలుపు ఇతర అన్ని ప్రాంతాలలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వాహన తనిఖీలలో డ్రంక్ అండ్ డ్రైవ్లో దొరికినట్లయితే జరిమానా విధించడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. 18 సంవత్సరాలు నిండని వారికి, లైసెన్స్ లేని వారికి వాహనాలు ఇవ్వరాదని తెలిపారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా రోడ్డు భద్రతా నియమ, నిబంధనలను వివరిస్తూ ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రక్తదాన శిబిరంలో 53 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారని, అనంతరం రక్తదానం చేసిన వారికి ధృవపత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ రంజిత్, ఏఎంవిఐ ఖాసీం, సూర్యతేజ, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు చందూరి మహేందర్, సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హనుమాన్ సాయి ఆలయంలో అన్నప్రసాద వితరణ మహోత్సవం





టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కల్కి చెరువు కట్టపై కొలువుదిరిన హనుమాన్ సాయి ఆలయంలో గురువారం భక్తులకు అన్నప్రసాద వితరణ మహోత్సవం చేపట్టారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టి ధూప, దీప, నైవేద్యాలు సమర్పించి, హారతులు ఇచ్చారు, ఉదయం నుండి సాయంత్రం వరకు ఐదు సార్లు బాబాకు హారతులు ఇచ్చారు, మధ్యాహ్నం భక్తులకు కీర్తిశేషులు జంగాల గోపాల్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అన్నప్రసాదాన్ని భక్తులకు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షుడు కాపర్తి సంగమేశ్వర్ గుప్తా అన్న ప్రసాద దాతకు శాలువ్నాపిక తో ఘనంగా సన్మానించి అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. రాత్రి పల్లకి సేవ, భజన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ సాయి ఆలయ కమిటీ అధ్యక్షుడు కాపర్తి సంగమేశ్వర్ గుప్తా, కార్యదర్శి వనం అనిల్ కుమార్ ,ఉపాధ్యక్షుడు ఉప్పరి లింగం ,తో పాటు ఆలయ కమిటీ ప్రతినిధులు, బాబా భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు అవగాహనా సదస్సు



టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్

భిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలో గురువారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారిక కేంద్రం బేటీ బచావో బేటి పడావో కార్యక్రమం పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. లింగ సమానత్వం, బాల్య వివాహాల, ఫోక్సో చట్టం మహిళల చట్టాలపై, డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ శిరీష, శారద జెండర్ స్పెషలిస్ట్, సౌందర్య ఫైనాన్షియల్ లిట్రసి అవగాహన కల్పించారు. మిషన్ శక్తి, బిబిపి స్కీమ్స్, సుకన్య సమృద్ధి యోజన, ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమ యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన గురించి హెల్ప్ లైన్ నెంబర్ 100, 1930,1098,14567, డ్రగ్స్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ సుమన్ మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం వల్ల జరిగే అనర్థాల గురించి డ్రగ్స్ వాడకం వల్ల ప్రమాదాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ప్రసన్న దేవి, బాలికల ప్రధానోపాధ్యాయురాలు మమత, జోష్ణ,ఉపాధ్యాయులు గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మి,విద్యార్థులు పాల్గొన్నారు.

# స్ట్రక్చర్ సమావేశంలో పలు అంశాలపై ఏకాభిప్రాయం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సింగరేణి ఏరియా జిఎం కార్యాలయంలో గురువారం గుర్తింపు కార్మిక సంఘమైనా ఏఐటీయూసీ తో నిర్వహించిన 3వ ఏరియా స్థాయి స్ట్రక్చరల్ సమావేశాల్లో పలు అంశాలపై ఏకాభిప్రాయం కుదిరింది. ఈ సమావేశంలో ఏరియాలోని కాసీపేట 2 గనిపై ఫ్యాన్ ఆపరేటర్, మ్యాగ్జిన్ రూమ్ నిర్మాణం, మ్యాగ్జిన్ రూమ్ కి కంప్యూటర్, అదే విధంగా కాసీపేట 1గనికి సంబంధించి స్కావెంజర్ పోస్టింగ్, కాసీపేట 1,2 గనులకు సంబంధించిన ఓపెన్ రెస్ట్ హాల్ నిర్మాణం, కేకే ఓసీపీకి సంబంధించి ఫర్నిచర్, లాకర్ సౌకర్యం కల్పించాలని, సోమగూడెం భరత్ కాలనీలో కొత్త డ్రైనేజీ పైప్ లైన్, వాటర్ పైప్ లైన్, సరిపడా వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, రామకృష్ణాపూర్ రైల్వే స్టేషన్ రోడ్ లో గల కమ్యూనిటీ హాల్లో కుకింగ్, డైనింగ్ హాల్ నిర్మాణం చేపట్టాలని కోరారు. అనంతరం ఏరియా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, గుర్తింపు సంఘ నాయకులు ప్రస్తావించిన పనులను పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు ఏ విధంగా ఉత్పత్తి లక్ష్యసాధన సహకరించారో, అదేవిధంగా ఇక ముందు సైతం సహకరించాలని కోరారు. సింగరేణి అభివృద్ధిలో, ఉత్పత్తి ఉత్పాదకతలో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనదని తెలిపారు. సింగరేణి యాజమాన్యం ఉత్పత్తి ఉత్పాదకతలోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి సైతం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎండి అక్బర్ అలీ, ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, ఏరియా రక్షణ అధికారి ఎం రవీందర్, ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం వెంకటరమణ, కేకే ఓసీ ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య, కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు,డిజిఎం ఐఈడి రాజన్న,ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్,ఈ అండ్ ఎం డివైజిఎం సురేష్, డివైపిఎం మైత్రేయ ,ఈ అండ్ ఎం ఎస్ఈ కృష్ణారెడ్డి, ఏరియా సీనియర్ సెక్యూరిటీ అధికారి రవి, యూనియన్ నాయకులు సుదర్శన్,సివి రమణ లు పాల్గొన్నారు.

# అమరవీరులను గుర్తు చేసుకోవడం మన అందరి బాధ్యత..

## బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

భారతదేశ స్వతంత్రం కోసం అనేకమంది అమరులైన అమరవీరులను గుర్తు చేసుకోవడం మన అందరి బాధ్యత అని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి తెలిపారు. గురువారం అమర వీరుల దీనోత్సవం సందర్భముగా (2) నిముషాల మౌనం పాటించిన సబ్ కలెక్టర్,కార్యాలయ సిబ్బంది. ఈ సందర్భము గా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో, ఇతర దేశభక్తి పోరాటాలలో ప్రాణాలు అర్పించిన భారతీయ అమర వీరుల గురించి తెలుసుకోవడం ఎంతో గౌరవమైన విషయం అని అన్నారు. భారత దేశ స్వాతంత్ర్యం కోసం అనేక మంది అమరులైన త్యాగాల ఫలమే నేడుమనంఅనుభవిస్తున్న జీవితం. అందుకు కృతజ్ఞతగా భారత దేశ స్వాతంత్ర్యం కోసం అనేక మంది అమరులైన అమర వీరులను గుర్తు చేసుకోవడం మన బాధ్యత అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# హాస్పటల్ కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలని మోకాళ్లపై నిలబడి

## వినూత్న రీతిలో నిరసన తెలిపిన కార్మికులు




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ, ప్రభుత్వ ఎంసిఎచ్ హాస్పిటల్ ముందు నాలుగు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని హాస్పిటల్ కార్మికులు గురువారం మోకాళ్లపై నిలబడి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సెక్యూరిటీ, పేషంట్ కేర్, శానిటేషన్ కార్మికులకు రావలసిన నాలుగు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు పని భద్రత కల్పించాలని, ప్రతి నెల 5వ తేదీన జీతాలు చెల్లించాలని, జాతీయ పండుగ సెలవులు ఇవ్వాలని, మేటర్నిటీ సెలవులు సైతం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయాలని ఆయన తెలిపారు. అలాగే తొలగించిన ఇద్దరు మహిళా కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, రేణుక, సయ్యద్ కమర్ అలీ, సురేఖప్రేమ్ సింగ్,కళ్యాణి, జైల్ సింగ్ , సంగీత, రాజేశ్వరి,,శంకర్, గంగారాం,నాగరాజు, సుశీల, అనసూయ,నరసవ్వ ,తదితరులు, పాల్గొన్నారు,

# గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించిన బారాస నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




అహింసావాదంతో ఎంతటి కఠిన లక్ష్యాన్నైనా సాధించవచ్చని నిరూపించిన మహానేత, వలస వాదుల చెర నుంచి అఖండ భారతావనికి విముక్తిని అందించిన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మా వినమ్ర నివాళి!అర్పిస్తూ బారాస పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం బాన్సువాడ పట్టణంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వారికి వినతిపత్రం సమర్పించాడం జరిగింది. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటికి 420 రోజులు అవుతున్న420 హామీలు ఇచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రజానికనికి మోసం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే రైతన్నలకు..విద్యార్థులకు . మహిళలకు.నిరుద్యోగులకు. క్షమాపణ చెప్పి మీరు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బాన్సువాడ బారాస పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మోచి గణేష్ .ఎర్రవట్టి సాయిబాబా. మహేష్.రమేష్ యాదవ్ .శివసూరి. సాయిలు. గౌస్. శంకర్. మొగులయ్య.తదితరులు, పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ శ్రేణుల నిరసన కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త - పిట్లం



పిట్లం మండలంలోని అల్లాపూర్ గ్రామంలో గురువారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం చెవిలో పూలు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబరెడ్డి, వెంకట్ కుమార్, గోవిందరావు, రామచందర్ రావు, సురేందర్ రావు, బాలాజీ రావు, సాయిలు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

TIMES OF VARTHA (31-01-2025)_times of varha main (13-2).qxd 1/31/2025 6:05 AM Page 5



# రక్షణతో పనిచేసి ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక కావాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధిస్తూ, ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక కావాలని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్ తెలిపారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఏరియాలోని కేకే 5 గని నుండి ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు తీసుకున్న అండర్ మేనేజర్ శంకర్, హెడ్ ఓవర్ మెన్ బండారు తిరుపతి, హాలర్ ఆపరేటర్ చాంద్ పాషా లను గురువారం గని ఆవరణంలో యూనియన్ సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నరేందర్ మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేస్తూ, ఉద్యోగులను ప్రోత్సహిస్తుందని, వారిని ఆదర్శంగా తీసుకొని, ఉద్యోగులందరూ రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధిస్తూ, ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక కావాలని ఆకాంక్షించారు. 135 సంవత్సరాల చరిత్ర గల సింగరేణిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సింగరేణి బొగ్గు క్షేత్రాలను ప్రైవేటీకరణ చేయడం, సింగరేణికి కొత్త గనులు రాకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆరోపించారు. కార్మిక నేత ఐఎన్టీయూసీ నాయకుడు జనక్ ప్రసాద్ సూచన మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశ ప్రధాని నరేంద్ర మోడీని కలిసి, సింగరేణి బొగ్గు క్షేత్రాలను సింగరేణికి ఇవ్వాలని కోరిన విషయాన్ని, అదే విధంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వేలంపాటలో సింగరేణి బొగ్గు క్షేత్రాలు వేలంపాటను నిరసిస్తూ వినిపించిన నిరసన గలాన్ని ఆయన గుర్తు చేశారు. సింగరేణి కార్మికుల సొంతింటి కల నిజం చేయడం, ఐటి మాఫీ చేయడం, కొత్త గనులకై జనక్ ప్రసాద్ ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వంతో, సింగరేణి యాజమాన్యంతో చర్చిస్తున్నారని, ఆయనకు అండగా కార్మికులోకం నిలబడాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి యూనియన్ గని పిట్ కార్యదర్శి బీమారపు సదయ్య అధ్యక్షత వహించగా, కార్యక్రమంలో ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ కార్యదర్శి అలుగుల రవి, మహిళా విభాగం కేంద్ర కమిటీ ఉపాధ్యక్షురాలు కల్పనా, నాయకులు మోత్కూరి రాజేందర్, భూమయ్య, కండే రాజ్ కుమార్, గాదం జనార్ధన్, సురేష్, రాజేష్, సంపత్ లు పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులే రేపటి నవభారత నిర్మాతలు..

- తల్లిదండ్రులను గౌరవించడం విద్యార్థుల ప్రథమ కర్తవ్యం
- విద్యార్థులు విద్యను కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు..
- విద్యార్థులు మనోధైర్యం శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకునేందుకు కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలి
- హీరో సుమన్





టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

నేటి విద్యార్థులే రేపటి నవభారత నిర్మాతలని హీరో సుమన్అన్నారు. గురువారం భాగ్యనగర్ కాలనీలోని నారాయణ పాఠశాల ఈకేపీ బ్రాంచ్ కి హీరో సుమన్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లిదండ్రులను గౌరవించడం మన ప్రథమ కర్తవ్యం అని అలాగే మీ ఉజ్వల భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టపడుతున్న ఉపాధ్యాయుల మాటలను వింటూ బోధనలను శ్రద్ధాసక్తులతో నేర్చుకొని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. అలాగే విద్యార్థులకు దేశం పట్ల ఉండవలసిన బాధ్యతలను గుర్తు చేస్తూ ఎటువంటి చెడు వ్యసనాలకు లోను కాకుండా మాదక ద్రవ్యాలకు వీలైనంత దూరంగా ఉండి జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకొని దేశ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. పిల్లల మనోధైర్యం మానసిక వికాసత్వం మరియు శారీరక సామర్థ్యాలను పెంచుకోవడానికి పిల్లలకు కరాటే మార్షల్ ఆర్ట్స్ వంటి వాటిని చదువుతోపాటు నేర్పించాలని తల్లిదండ్రులకు విన్నవించారు. ఈ సందర్భంగా కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. అదేవిధంగా పాఠశాలలోని ఉత్తమ విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాల డీజీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం వేణుగోపాల్, ప్రిన్సిపాల్ లక్ష్మి సుజాత, ఆర్ఐ కృష్ణ నాథ్, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన గ్రామసభలలో దరఖాస్తులు సమర్పించిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు మంజూరు చేయాలి

## బీజేవైఎం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి విష్ణు

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:



తెలంగాణ వ్యాప్తంగా అర్హులైన వారి అందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని గురువారం బాన్సువాడ డివిజన్ పరిధిలోని బిచ్కుంద మండల తహశీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ సురేష్ కి వినతిపత్రం అందజేయాడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా అభయహస్తం పథకం కింద 34 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. దాంట్లో 24 లక్షల మంది సభ్యులను చేర్చాలని, 10 లక్షల మంది కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. కాని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో పైలెట్ గ్రామ కింద కేవలం ఒకే గ్రామాన్ని ఎంపిక చేయడం దురదృష్టకరం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అర్హులైన అందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తా అని చేయక పోవడం సిగ్గు చేటు. ఈ విషయం లో జోక్యం చేసుకుని ముఖ్య మంత్రి తెలంగాణ రాష్ట్రం లోని అన్ని మండలాల్లో, అన్ని గ్రామాల లో అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేయాలి. లేని పక్షంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అన్ని మండల కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించి ప్రజలకు న్యాయం చేసే విధంగా ముందు వెళ్తా అని బిజెపి, బీజేవైఎం కామారెడ్డి జిల్లా సెక్రెటరీ శెట్పల్లి విష్ణు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేవైఎం అధ్యక్షులు బుడల గంగరాజు,మండల ప్రధాన కార్యదర్శి జాదవ్ పండరి, బిజెపి బూత్ అధ్యక్షులు కలాల్లి పోటేవార్ బాలు, మోహన్ దేశాయి, రాజుల్ల మల్లేష్ పటేల్, దాడిగి పీరజి బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఏసిపి మధుసూధన్ రెడ్డి



టైమ్స్ అఫ్ వార్త - చౌటుప్పల్ రిపోర్టర్ గజం శ్రవణ్

చౌటుప్పల్ ఏసిపి కార్యాలయంలో టి 9 క్యాలెండర్ ను చౌటుప్పల్ ఏసిపి మధుసూ ధన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది అనంతరం ఏసీపి మధుసూ ధన్ రెడ్డి మాట్లాడుతూ కాలాన్ని పరిగణించి అనుగుణంగా నడిచే దాన్ని కాలమానిని అన్నారు. ప్రతి నిమిషం ప్రతి సెకండ్ మనిషికి ఎంతో విలువ లాంటిది సమయాన్ని వృధా చేయకుండా తన నమ్మినటువంటి పనిని కష్టపడి సాధించినట్లయితే విజయానికి చేకూరుతుంది.కాలంతో పోటీపడి అనునిత్యం శ్రమించిన వాళ్లది మంచి మార్గంలో మంచి నడవడికలు బతకడానికి మార్గాలేస్తాయి తప్పుడు దురాలోచనతో ఉన్నవారు చెడు మార్గం వైపు భవిష్యత్తును నాశనం చేసుకుంటారు. ప్రతి ఒక్కరు మేలుకొని తాగుడు ఇతర వ్యసనాలకు బానిస కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్‌బి రాములు,టి9 మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి పల్లె వెంకట్ రెడ్డి, సామాజిక ఉద్యమ కార్యకర్త కట్ట లింగస్వామి, ఎమ్మార్ఎస్పి మండల నాయకులు నకిరే కంటి, సతీష్ తదితరులు పాల్గొని ఆవిష్కరించారు.

# 10వ తరగతి వార్షిక పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జరుగనున్న 10వ తరగతి వార్షిక పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్సి కళాశాల, బాలికల వసతి గృహంలో నిర్వహించిన ప్రేరణ, అవగాహన తరగతులకు జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య, ఇంచార్జ్ ఎస్సి డిడి రవీందర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలోని 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులు వార్షిక పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రేరణ - అవగాహన తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షలకు 50 రోజుల సమయం మాత్రమే ఉన్నందన, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఏకాగ్రతతో చదవాలని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. పాఠశాలల్లో సిలబస్ పూర్తి చేయడం జరిగిందని, రివిజన్, రెమెడియల్ తరగతులు కొనసాగుతున్నాయని, చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, నూతన మెను ప్రకారం సకాలంలో పౌష్టికాహారం అందించాలని, అవసరమైన వైద్య సేవలు నిర్వహించి చికిత్స అందించాలన్నారు. విద్యార్థులు పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు 10వ తరగతి స్టడీ మెటీరియల్ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వసతి గృహ సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

# తాడిచెట్టు పై నుండి పడి గీత కార్మికుడు మృతి

టైమ్స్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం అన్నారం గ్రామంలో తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి చెందిన ఘటన విషాదం చోటు చేసుకుంది. అన్నారం గ్రామానికి చెందిన తండా రాజయ్య (45) రోజు మాదిరి గానే వృత్తిలో భాగంగా గురువారం తాటి చెట్టు ఎక్కి జారి పైనుండి పడి కింద పడడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. కొద్దిసేపటికి గీత కార్మికుడు రాజయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. గీత కార్మికుడు మృతి చెందడంతో బంధువులు రోదించారు.

# 7న నిర్వహించే లక్ష డబ్బులు వేల గొంతుల సభను విజయవంతం చేయాలి

## ఎం జె ఎఫ్ నాయకులు ఎర్రవటి పోచీరం మాదిగ...

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ



ఎస్సీ వర్గీకరణ అమలుకై ఫిబ్రవరి 7న హైదరాబాద్మహానగరంలోని ఎల్బీ స్టేడియం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించా తలపెట్టిన మాదిగల భారీ సంస్కృతిక ప్రదర్శన ర్యాలీ, లక్ష డప్పులు,వేల గొంతులు,భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాదిగ జర్నలిస్టు ఫెడరేషన్ నాయకులు ఎర్రవటి పోచీర మాదిగ కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల పోరాట పటిమ స్ఫూర్తితో ఎస్సీ వర్గీకరణ అంశం చివరి దశకు చేరుకుందని,అంతిమ ఉద్యమానికి అందరూ సిద్ధమై, ఫిబ్రవరి 7న నిర్వహించే బహిరంగ సభలో బాన్సువాడ నియోజకవర్గం నుండి అన్ని గ్రామాల నుండి మాదిగ, మాదిగ జాతి ఉపకులాల ప్రతినిధులు పార్టీలకు, మతాలకు, అతీతంగా భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన నసుర్లబాద్ మండల బారాస నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బారాస పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు ఆరు గ్యారెంటీలు 13 హామీలు అమలు చేయాలని నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో గాంధీజీ వర్ధంతి సందర్భంగా మౌనం పాటించి గాంధీజీ చిత్రపటానికి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భరోసా పార్టీ మండల సీనియర్ నాయకులు గుడిసెల నరసింహులు గౌడ్, టేకూర్ల సాయిలు, వెంకట సార్,సుంచు శేఖర్,బత్తుల నరసింహులు,సుంచు కపిల్,కంది నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన బాధిత కుటుంబానికి రూ.10 వేల విలువ గల నిత్యవసర సరుకులు

## అందజేసిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన కీ.శే వీరమల్ల యశోద ఇటీవల మరణించగా వారి దశదినకర్మ కార్యక్రమం సందర్భంగా నిరుపేద కుటుంబానికి సాయం అందించాలని మానవతదృక్పథంతో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సమాచారాన్ని అందించిన వెంటనే గొప్ప మనసుతో మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకరన్ మరణించిన బాధిత కుటుంబానికి రూ.10 వేల రూపాయల విలువగల నిత్యవసర సరుకులను బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ మన గ్రామ ప్రజల కష్టాల్లో తోడుంటూ మన కుటుంబల్లో పెద్దకొడుకై నిలుస్తున్న కర్నె ప్రభాకరన్న గ్రామ ప్రజల తరపున ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తూ... ఆపదలో ఉన్నమన్న అనే సమాచారాన్ని తెలిసిన వెంటనే అరక్షణమైన ఆలోచించకుండా వెంటనే కష్టాల్లో తోడుండి, సమస్యలను పరిష్కరించే గొప్ప నాయకుడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం లారీ బిక్షం,ఎడ్ల సత్తయ్య,శికిలమెట్ల ప్రభాకర్, ఉప్పల ఆంజనేయులు, పేర రమేష్, చింతకింది సుధాకర్ ,జక్కల వెంకటేష్, ఎడ్ల పరమేష్ తదితరులు కుటుంబ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
31-01-2025
6

# ముగిసిన వివి క్రికెట్ టోర్నమెంట్



విజేతలకు బహుమతి ప్రదానం చేసిన ఎమ్మెల్యే వివేక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో ఇటీవల ప్రారంభించిన వివి క్రికెట్ టోర్నమెంట్ లో చివరి రోజైన గురువారం చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి హాజరై, గెలుపొందిన జట్లకు ట్రోఫీలు,నగదు బహుమతులు అందజేశారు. వివి క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలుగా నిలిచిన ఇందారం జట్టుకు ట్రోఫీతో పాటు ముప్పై వేల రూపాయల నగదు బహుమతిగా,అలాగే రన్నరప్ గా నిలిచిన కాన్కూర్ జట్టుకు పదిహేను వేల నగదు బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ, నేటి యువతలో సమయస్ఫూర్తి,పరస్పర స్నేహభావం,తాము అనుకున్న గమ్యం చేరడానికి కావలసిన పట్టుదల,సమాజంలో ఉన్నతంగా జీవించే విధంగా గొప్ప ఆలోచనలు రేకెత్తించడానికి, మానసిక ఉల్లాసం ఎంతో అవసరమని,అది క్రీడలతో పెంపొందించుకోవాలని, ఐకమత్యంతో కలిసిమెలిసి క్రీడా స్ఫూర్తితో ఆడుకొని, సోదర భావంతో మెలగాలని,తోటి వారితో ప్రేమానురాగలతో జీవించాలని, మత్తు పదార్థాలకు, గొడవలు, జూదం, కొట్లాటలకు దూరంగా ఉండాలని,అమ్మానాన్నలు పెట్టుకున్న కలలను నెరవేర్చే విధంగా ఉజ్వలమైన భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు.గ్రామాల్లో యువతకు క్రీడల పై ఆసక్తి కలిగించేలా వివిధ క్రీడలకు సంబంధించిన టోర్నమెంట్ లను నిర్వహించాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. చివరి మ్యాచ్ లో ఉత్కంఠ భరితంగా ఆడిన ఇరుజట్లను అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## నిర్మానుష్యంగా సింగరేణి ప్రాంతం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

లక్షలాది మంది కార్మికులతో కళకళలాడిన సింగరేణి ప్రాంతమంతా నేడు నిర్మానుష్య ప్రాంతంగా మారిందని సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఎంఎస్) కేంద్ర ఉపాధ్యక్షుడు పార్వతి రాజిరెడ్డి, ఏరియా ఉపాధ్యక్షుడు జే శ్రీనివాస్ లూ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, 2000 సంవత్సరానికి పూర్వం 56 గనులతో 1,26,000 మంది కార్మికులతో కళకళలాడిన సింగరేణి, 2014 వచ్చేసరికి సగం గనులు, సగం పనులు కోల్పోవడం శోచనీయమన్నారు. మందమర్రి బెల్టు లోనే ఎస్ఎంజి 1, ఎస్ఎంజి 1ఏ, ఎస్ఎంజి 3, కేకే 2, కేకే 2ఏ, కేకే 5ఏ, కేకే 3 అండ్ 3ఏ, కేకే 1, ఆర్కే 1ఏ, ఆర్కే 2, ఆర్కే 3, ఆర్కే 4, ఎంకే 4, 4ఏ, బివి ఇలా ఒక ప్రాంతంలోనే పదుల సంఖ్యలో మూతపడ్డాయని, పనులు లేక ఇక్కడి నిరుద్యోగులు విలవిలలాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అన్ని సంఘాలు ఏకమై సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సింగరేణి అభివృద్ధిలో భాగంగా థర్మల్, సోలార్, హైడ్రా, విండో లాంటి రంగంలో ప్రవేశించడం శుభసూచకం కానీ అక్కడ పనులను ప్రైవేట్, కాంట్రాక్ట్ కార్మికులతో కాకుండా సింగరేణి కార్మికులతో చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఏరియా నాయకులు ఎర్ర శ్రీనివాస్ రెడ్డి, చొప్పరి రామస్వామి, థామస్, అశోక్ కుమార్, సంతోష్, ప్రభాకర్ లు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళులు



మహబుబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

మహబుబాబాద్ జిల్లా కేంద్రంలోని గురువారం కేంద్రీయ విద్యాలయం లో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు జాతిపిత కు నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జీ ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం అహింసాయుత పద్దతిలో, శాంతియుతంగా పోరాడి బానీస సంకేళ్ళలనుండి బ్రిటిష్ రాచరిక పాలనను అంతం చేసి ,బారత దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన గాంధి గురించి పిల్లలకు వివరించారు.ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## వేయి గొంతులు లక్ష డప్పులు లక్ష్మాపురం గ్రామ శాఖ అధ్యక్షులుగా తడకమళ్ళ నాగమల్లయ్య

టైమ్స్ అఫ్ వార్త,నాగారం జనవరి 30

వేయి గొంతులు లక్ష డప్పులు లక్ష్మాపురం గ్రామ శాఖ అధ్యక్షుడిగా తడకమళ్ళ నాగమల్లయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. గురువారం నాగారం మండల పరిధిలో లక్ష్మాపురం గ్రామంలో వెయ్యి గొంతులు లక్ష డప్పులు తుంగతుర్తి నియోజకవర్గ కళా మండలి అధ్యక్షులు చిప్పలపల్లి మల్లేష్ మాదిగ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా తడకమల్ల నాగమల్లయ్య,ఉపాధ్యక్షులు చిప్పలపల్లి సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి సుంకరి లింగయ్య, కార్యదర్శి చిప్పలపల్లి శ్రీను, కోశాధికారి మల్లెపాక యాకయ్య, సంయుక్త కార్యదర్శి కుంటపల్లి హరికృష్ణ,గౌరవ అధ్యక్షులుగా కుంటపల్లి సుధాకర్, మల్లెపాక వెంకటయ్య చిప్పలపల్లి సైదులు, మల్లెపాక సోమయ్య, మల్లెపాక సైదులు మల్లెపాక సైదులు ,లను కార్యవర్గ సభ్యులుగా చిప్పలపల్లి అయోధ్య,మల్లెపాక ఎలేందర్, కుంటపల్లి వంశీ, మల్లెపాక గిరి,చిప్పలపల్లి ఎలేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా కళామండలి అధ్యక్షులు ఎర్ర అనుదీప్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం తల పెట్టిన వేయి గొంతులు లక్ష డప్పులు మహాసభకు ప్రతి మాదిగ బిడ్డ డప్పు సంకనేసుకొని తరలిరావాలని పిలుపునిచ్చారు. కమిటీ అధ్యక్షులు తడకమల నాగమల్లు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన అందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. అదే విధంగా వేయి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి సుంకర లింగయ్య వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమం పై తను రాసిన కొత్త పాటను పాడి అందరినీ ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గం కళామండలి ట్రాన్స్ జెండర్ అధ్యక్షులు చిప్పలపల్లి నిహారిక మాదిగ, నాగారం మండల ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్, దున్నపోతుల చెంద్రశేఖర్ లింగస్వామి లక్ష్మాపురం గ్రామ ఎంఆర్పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అధి నాయకుడు రాహుల్ గాంధీ లు తెలంగాణ ప్రజలకు 420 హామీలు ఇచ్చి, 420 రోజులు దాటిన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జే రవీందర్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్‌లు ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు గురువారం పట్టణంలోని పాత బస్టాండ్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి, నిరసన వ్యక్తం చేశారు. ముందుగా మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ, టిబిజికేఎస్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, విద్యార్థి, యువజన, సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని సింగరేణి ఏరియా జీఎం జి దేవేందర్, మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, మండల తహశీల్దార్ సతీష్, పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖాధికారి శ్రీనివాస్ లు తెలిపారు. పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో గురువారం నిర్వహించిన పాఠశాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కు వారు ముఖ్య అతిథులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. ఆటోలో పడి చదువును ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, నజీర్ సౌండ్ సిస్టం ఆధ్వర్యంలో అంజనీపుత్ర ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో టోర్నమెంట్ ను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు శ్రీకాంత్, సమీర్ చంటి, గుల్షన్, ప్రసాద్, అభికాలే, సమీర్ నంది లు పాల్గొన్నారు.

## అటకెక్కిన ఆరు గ్యారెంటీలు..భరోసా లేని రైతు భరోసా





- అబద్దాలతో ప్రజలను మోసం ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం
- 420 హామీలు - 420 రోజులు
- అర్బన్ మాజీ శాసనసభ్యుడు గణేష్ బీగాల

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

రాహుల్ గాంధీ తెలంగాణ యువతకు హామీ ఇచ్చి 420 రోజులు గడిచిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మహాత్మా గాంధీ విగ్రహాలకు నివాళులర్పించి వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ అర్బన్ మాజీ శాసనసభ్యుడు గణేష్ బిగాల ఆధ్వర్యంలో గాంధీ చౌక్ లోని గాంధీ విగ్రహానికి నివాళులర్పించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో అలవిగాని హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. డిక్లరేషన్ల పేరుతో, హామీల పేరుతో, గ్యారంటీల పేరుతో 420 బూటకపు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి.. 420 రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. 6 గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో పాటు కాంగ్రెస్ నేతలంతా అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. టీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదంటూ అబద్ధాలు చెబుతున్నారని, 2021 లోనే మా కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మీ బట్టి విక్రమార్క పాల్గొన్నారని ఆయన గుర్తు చేశారు. కేసీఆర్ మానవతా దృక్పథంతో ఆలోచించి ప్రతి నిరుపేదకు రేషన్ కార్డులు రావాలనే ఆలోచనతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఆదాయ పరిమితిని సడలించారన్నారు. గ్రామీణంలో 60 వేలు నుంచి 1.50 లక్షలకు, పట్టణంలో 75 వేలు నుంచి 2.50 లక్షలకు పెంచారన్నారు. మేనిఫెస్టోలో మేము పెట్టక పోయినప్పటికీ రేషన్ కార్డు ద్వారా కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి ఇచ్చే బియ్యంను 4కేజీల నుంచి 6కేజీలకు పెంచడం జరిగిందన్నారు. కుటుంబానికి 20 కేజీలు ఉన్న పరిమితిని ఎత్తివేసి, ఎంతమంది ఉంటే అంత మందికి ఒక్కొక్కరికి 6 కేజీలు ఇచ్చామన్నారు. 2.5 ఎకరాలు ఉన్న మాగాణి భూమిని 3.5 ఎకరాలకు పెంచామని, 5 ఎకరాలు ఉన్న చెలక భూమిని 7.5 ఎకరాలకు పెంచామని, మా కెసిఆర్ ప్రభుత్వంలో 6,47,479 నూతన రేషన్ కార్డులు జారీ చేశామన్నారు. రేషన్ కార్డులు జారీ కూడా ఏదో చారిత్రాత్మక కార్యక్రమమని ఎన్నడూ చెప్పుకోలేదన్నారు. కానీ రేషన్ కార్డులు ఇచ్చే కార్యక్రమాన్ని కూడా చారిత్రాత్మకమైన కార్యక్రమం అంటున్న ముఖ్యమంత్రి భావదారిద్ర్యం తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. బాండ్ పేపర్లు, అఫిడవిట్లు ఇచ్చి మరి ప్రజలను మోసగించారని, గోబెల్ సిగ్గుపడేలా అబద్దాలను ప్రచారం చేశారన్నారు. తెలంగాణ యువతకు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి రాహుల్ గాంధీ మొహం చాటేసారని తెలిపారు. ఇక్కడున్న రేవంత్ ప్రభుత్వం మాత్రం ఉద్యోగాలు ఇవ్వండని అడిగిన నిరుద్యోగులను తీవ్రంగా కొట్టి జైల్లో వేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చి 420 రోజులు దాటుతున్న నాలుగో వంతు ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2 లక్షలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామని, కెసిఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికెషన్స్, కోట్ల ప్రజా ధనంతో సభలు పెట్టి తామే ఇచ్చినట్టు అబద్దాలు పలికి ఇప్పటి వరకు వారికీ జాయినింగ్ ఆర్డర్స్ కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకొచ్చిన వంద రోజుల్లో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని చేయలేదు, మోసపోయిన ప్రజల తరుపున మా బీ ఆర్ ఎస్ పోరాటం చేస్తే 8 నెలలకు కొందరికి మాత్రమే రుణ మాఫీ చేశావని,మేము అధికారంలో ఉన్నప్పుడు కరోనా లాక్ డౌన్, నోట్ల రద్దు లాంటి ఆర్థిక సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొని మా కెసిఆర్ రూ. 28,275 కోట్ల రుణమాఫీ చేసిండన్నారు. రైతు భరోసాకు 15 వేలు, రైతు కూలీలకు రూ.12 వేలు అని ఇప్పుడు రైతు భరోసా రూ.12 వేలు అంటూ ఒకసారి సంక్రాంతి, మరోసారి జనవరి 26కు ఇస్తామని ఇప్పుడు మళ్ళీ మార్చి 31కి అంటున్నావని, రైతు కూలీలకు 12 వేలు అన్నది భూటకం, అప్పుడు రైతు బంధు 10 వేలు బిక్షం అన్న రేవంత్ రెడ్డి 420 రోజులు గడుస్తున్నా రైతు భరోసా ఇవ్వలేదన్నారు. రైతు బందు సంవత్సరానికి రెండు విడుతలుగా క్రమం తప్పకుండ ఎకరాకు 10 వేల చొప్పున మొత్తం 73,162 కోట్లు నేరుగా రైతుల అకౌంట్లలో జమ చేసిన ఘనత మా కెసిఆర్ ప్రభుత్వానిదన్నారు. మీ అబద్దపు హామీలను నమ్మినా ప్రజలు మీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన 420 రోజుల్లో రోజుకో రైతు చొప్పున 412 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన 420 రోజుల్లో దాదాపు 100 మందికి పైగా ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన ఆరోపించారు. గురుకులాల్లో మీ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల, కల్తీ ఆహారం తిని 55 మందికి పైగా విద్యార్థులు దుర్మరణం పాలయ్యారని ఆయన మండిపడ్డారు. మా కెసిఆర్ ప్రభుత్వంలో ఆడపడుచులకు బతుకమ్మ చీరలు అందిస్తూ.. చెనేతలకు ఉపాధి కల్పించి వారికీ ఆర్థిక సహాయం అందించే వారన్నారు. గ్రామ సభలల్లో మీరు ఇచ్చిన హామీల గురించి మిమ్మల్ని ప్రశ్నించిన రైతులను పోలీసులతో, కాంగ్రెస్ గుండాలతో కొట్టిస్తున్నారన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చలేక బీ ఆర్ ఎస్ పార్టీ పై నిందలు వేస్తున్నారని చెప్పారు. కెసిఆర్ ప్రభుత్వం కళ్యాణ్ లక్ష్మి రూ.లక్ష 116 రూపాయలు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో వాటితో పాటు తులం బంగారం ఇస్తానని చెప్పి ం గడిచిన ఇప్పటివరకు ఒక్క కళ్యాణ లక్ష్మి కూడా ఇవ్వలేదన్నారు. ఈ కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం చిన్న భిన్నం అవుతుందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అన్నం పెట్టే రైతన్న ఆత్మహత్యలు చేసుకుంటున్నా.. రైతుబంధు ఇప్పటివరకు పడలేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ నగర మేయర్ దండు నీతు కిరణ్, మాజీ నుడా చైర్మన్ చామకూర ప్రభాకర్ రెడ్డి, నగర అధ్యక్షుడు సిర్ప రాజు, సత్యప్రకాశ్, దండు శేఖర్, నవీద్ ఇక్బాల్, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
31-01-2025


## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను

# నెరవేరిచ్చేంత వరకు ప్రజల పక్షాన పోరాడుతాం

- గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన మాజీ ఎమ్మెల్యే కిశోర్ కుమార్..
- ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం..
- ప్రభుత్వానికి పరిపాలనపై అవగాహన లేదు..
- ప్రజా పాలన పేరుతో ప్రభుత్వం రాక్షస పాలన చేస్తోంది..



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

420 హామీలు, 6 గ్యారంటీలు అమలు చేయకపోతే ప్రజల మధ్యకు వచ్చి క్షమాపణ చెప్పాలి. తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్, గారు ఇచ్చిన పిలుపు మేరకు 420 హామీలు - 420 రోజులు కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత పాలనను నిరసిస్తూ గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహనికి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ జెడ్పీఛైర్పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు, జిల్లా రైతు బంధు సమితి మాజీ చైర్మన్ ఎస్ఏ .రజాక్, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పటీసీలు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, రైతు బంధు సమితి సభ్యులు, పిఎసిఎస్, డైరెక్టర్లు మరియు టిఆర్ఎస్వి , టిఆర్ఎస్ వై, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాలలో 2025 సంవత్సరానికి ప్రవేశం కొరకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ప్రవేశ పరీక్ష కొరకు దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 6వ తరగతిలో వంద సీట్లు, ఏడు నుండి పదవ తరగతిలో మిగిలిన సీట్లకు ప్రవేశ పరీక్ష కొరకు ఆన్లైన్లో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. దరఖాస్తులను జనవరి 6,2025 నుండి ఫిబ్రవరి 28,2025 వరకు ఎస్సి, ఎస్టీ, బీసీ లు 125 రూపాయలు, ఓసీ 200 రూపాయలు రుసుము చెల్లించి, నందు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 13, 2025న ఉదయం 6వ తరగతి విద్యార్థులకు, మధ్యాహ్నం 7 నుండి 10 వ తరగతి విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## వరి నారు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ముదిరిన వరి నారు విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి తెలిపారు. గురువారం మండల పరిధిలోని శంకరపల్లి గ్రామ శివారులో వరి నాట్లు వేస్తున్న పొలాలను సందర్శించి, ముదిరిన వరి నారు విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాట్లు వేస్తున్న మహిళా కూలీలకు ముదిరిన వరి నారుని నాటుకు వాడుతున్నపుడు దగ్గర దగ్గరగా అనగా డబ్బుకు డబ్బుకు మధ్య ఐదు నుంచి ఆరు ఇంచుల మాత్రమే పాటించాలని,ఒక దుబ్బుకు రెండు నుంచి మూడు కుదుల్ల కంటే ఎక్కువ వాడరాదని సూచించారు. నారు కొనలను తుంచి నాటు వేసుకొన్నట్లైతే మొగి పురుగు ఉధృతిని తగ్గించుకోవచ్చునని,ఖర్చు తగ్గడమే కాకుండా పర్యావరణ హితంగా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో రైతు అంజయ్య,రాజిరెడ్డి,మహిళా కూలీలు పాల్గొన్నారు.

## భువనగిరి మున్సిపల్ కమిషనర్

# పి.రామాంజన్ రెడ్డి జిహెచ్ఎంసికి ఆకస్మిక బదిలీ?

- యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి మున్సిపాలిటీ కమిషనర్గా పనిచేసిన పది నెలల్లోనే బదిలీ వేటు?
- ఆకస్మిక వేటుపై పలు అనుమానాలు?
- చడీ చప్పుడు కాకుండా కారుపై హైదరాబాద్కు వెళ్లిన రామనుజన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపల్ కమిషనర్గా పదవి బాధ్యతలు చేపట్టిన 10 నెలల్లోనే ఆకస్మికంగా జిహెచ్ఎంసి హైదరాబాద్ లో సత్వరం జాయిన్ కావాలంటూ మెసేజ్ ఉత్తర్వులు రావడంతో హుటాహుటిన పి రామాంజనేయుల రెడ్డి గురువారం మున్సిపల్ సిబ్బందికి తెలిపి హైదరాబాద్కు వెళ్ళిపోయినట్లు విశ్వస్య సమాచారం. అతని హయంలోనే టిఆర్ఎస్ చైర్మన్ ఆంజనేయులు పై రాజకీయాలకు అతీతంగా కౌన్సిలర్స్ అందరు కూడా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగా కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి ఇండిపెండెంట్ కౌన్సిలర్లు కలిసి బిఆర్ ఎస్ చైర్మన్ ను పదవి నుండి తప్పించిన విషయం తెలిసిందే. తదితర జరిగిన కౌన్సిల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ కౌన్సిలర్లతోపాటు బిఆర్ఎస్ స్వతంత్ర కౌన్సిలర్ల మద్దతు తో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు లోపాయి కారి ఒప్పందాలమేరకు చైర్మన్ గా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్గా బిజెపి అభ్యర్థి మాయ దశరథను ఏకగ్రీవంగా ఎన్నుకున్న విషయం తెలిసిందే. భువనగిరి మున్సిపాలిటీ చరిత్రలో కాంగ్రెస్ పార్టీ కి పూర్తిస్థాయిలో మెజార్టీ కౌన్సిలర్లు ఉన్నప్పటికీ కేవలం 6 కౌన్సిలర్ల మెజార్టీ ఉన్న బిజెపి కౌన్సిలర్ ను వైస్ చైర్మన్గా ఎన్నుకొని చరిత్ర సృష్టించిన విషయం కూడా తెలిసిందే. ఇటువంటి రాజకీయ పరిస్థితుల్లో కమిషనర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన నాటినుండి విధులు నిర్వహించిన రామనుజన్ రెడ్డి చడీ చప్పుడు కాకుండా బదిలీపై వెళ్లేంత వరకు అంతా రహస్యంగా గడిచిపోయింది? భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కూడా తెలుప కుండా హైదరబాద్ లోని జిహెచ్ఎంసిలో జాయిన్ కావడానికి హుటా హుటీన వెళ్లిపోవటం విశేషం. భువనగిరి మున్సిపాలిటీలో గతంలో విధులు నిర్వహించిన ఆయన టైమ్స్ ఆఫ్ వార్తతో మాట్లాడుతూ రాజకీయ నాయకుల ప్రేమేయం లేకుంటే, స్వతంత్రంగా పనిచేసేందుకు వీలు కల్పిస్తే భువనగిరి మున్సిపాలిటీ సూర్యాపేట మున్సిపాలిటీని రికార్డ్ స్థాయిలో అభివృద్ధి పరిచిన విధంగా అభివృద్ధిపరిచే వాడిని అని తెలిపిన మరుసటి రోజే బదిలీ ఉత్తర్వులు రావటం విశేషం. కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పోచంశెట్టి వెంకటేశ్వర్లు చైర్మన్గా ఎన్నికైన అనంతరం పట్టణ ప్రజలు ఆశించిన స్థాయిలో భువనగిరి మున్సిపాలిటీ అభివృద్ధి జరగడం మరిచి, తిరోగమనం వైపు వెళ్లిపోయిందని ప్రజలు భావిస్తున్నారు...

## స్వాతంత్ర్య పోరాటంలో త్యాగధనుల సేవలు చిరస్మరణీయం

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



దేశ స్వాతంత్ర్య పోరాటంలో త్యాగధనుల సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని, స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించుకుంటూ, 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య ఉద్యమంలో సత్యం, అహింసా మార్గంలో అలుపెరుగని పోరాటం చేసిన మహాత్మాగాంధీ దేశానికి అందించిన సేవలు సదా స్మరణీయమని, జాతిపితగా గౌరవించుకుంటున్నామని అన్నారు. మహనీయులు చూపిన మార్గాలను ఆచరిస్తూ దేశాభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, సంబంధిత అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం

నేడు మధ్యాహ్నం 01:00 గంటల నుంచి సాయంత్రం 05:00గంటల వరకు 33/11 కె వి ఫణిగిరి సబ్ స్టేషన్ నందు అత్యవసర విద్యుత్ మరమ్మత్తులు జరుగును. దీని వలన ఫణిగిరి, ఇటూర్, మామిడి పల్లి, అనంతారం, మాలిపురం, ఇండస్ట్రీస్ కు సప్లై అంతరాయము ఏర్పడును సహకరించగలరని ఏఈ మహేంద్ర కుమార్ అన్నారు.

## రాష్ట్రంలో భయంకరమైన రోజులు

(మొదటి పేజీ తరువాయి)..



పట్టికొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ తెలంగాణ పరిస్థితులపై ఎందుకు మాట్లాడడం లేదని నిలదీశారు. గతంలో తెలంగాణను ఆంధ్రలో కలిసి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కూడా అదే ఒరవడిని కొనసాగిస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ చరిత్ర మొత్తం మోసాల చరిత్ర, దగా చరిత్ర అని విరుచుకుపడ్డారు. ఇటీవల గ్రామ సభల్లో ప్రజలు ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారని చెప్పారు. రైతు భరోసా, రేషన్ కార్డులు ఎవరికి ఇస్తున్నారో అర్థంకాని పరిస్థితి ఏర్పడిందని, సచివాలయంలో ఏసీ గదుల్లో కూర్చొని తయారు చేసిన లబ్దీదారుల జాబితాను గ్రామాల్లోకి తీసుకొచ్చి చదువుతున్నారని వివరించారు. ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు అధికారులను నిలదీస్తే అది తుది జాబితా కాదని మాటమారుస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ తమ కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు ఇచ్చే ఆలోచనతో ఉందని అనుమానం వ్యక్తం చేశారు. తాము చెప్పినవాళ్ళకే పథకాలు వస్తాయని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రకటనలు చేస్తున్నారని, ఈ వైఖరి సరికాదని సూచించారు. గతంలో కేసీఆర్ అర్హులైన అందరికీ పారదర్శకంగా పథకాలను అందించారని, కేసీఆర్ హయాంలో నేరుగా లబ్దీదారులకే కోట్లాది రూపాయలు వెళ్లాయని గుర్తు చేశారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన వాటినే అటూ ఇటూ మార్చి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నదని, కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో మంజూరు చేసిన పనులను తామే చేశామని చెప్పడమే తప్పా ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదని విమర్శించారు. కాగా, యూరియా కోసం రైతులు మళ్లీ లైన్లు కట్టే పరిస్థితి వచ్చిందని, కరెంటు ఎప్పుడొస్తుందా ఎప్పుడు పోతుందా అన్నది తెలియని దుస్తితి ఏర్పడిందని, చెరువులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తెలిపారు. నిజామాబాద్ జిల్లాకు నీళ్లిచ్చే కాళేశ్వరం ప్యాకేజీ 21 పనులు పూర్తి చేయని చేతగాని ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయడం లేదని ఎండగట్టారు. పెన్షన్ మొత్తాన్ని పెంచకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, కేసీఆర్ హయాంలో ఇచ్చిన పెన్షన్లే ఇంకా ఇస్తున్నారని, న్షన్ మొత్తాన్ని పెంచడంపై ప్రజలు ప్రశ్నిస్తున్నారని వివరించారు. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలను స్కూటీలు ఏమైయ్యాయని అడిగారు. ఎల్లారెడ్డి పాఠశాలలో విషాహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురికావడం బాధాకరమన్నారు. కేసీఆర్ పెట్టిన గురుకులాలను కూడా నడపడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదని విమర్శించారు. తరుచూ ఇలాంటి ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని, ప్రభుత్వం తక్షణమే మొద్దు నిద్రవీడి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పసుపు పంట మార్కెట్ కు వస్తున్న నేపథ్యంలో కనీస మద్ధతు ధర ప్రకటించడానికి కేంద్రంలోని బీజేపీ సర్కార్ తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ చొరువ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నతండ్రిని కడతేర్చిన కసాయి కొడుకు..

- భూమి కోసం తండ్రిపై కత్తిపీటతో దాడి..
- జాన్కంపేట్ హత్య ఘటనలో నిందితుణ్ణి పట్టుకొన్న పోలీసులు..
- రిమాండ్ కు తరలింపు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల పరిధిలోని జాన్కంపేట్ గ్రామానికి చెందిన బత్తుల నర్సయ్య హత్య కేసులో అతని కన్న కొడుకే హంతకుడని ప్రాథమిక విచారణలో తేలినట్లు బోధన్ సీఐ విజయ్ బాబు తెలిపారు.బోధన్ సీఐ విజయ్ బాబు గురువారం ఇందుకు సంబంధించిన వివరాలను విలేకరులకు వెల్లడించారు.ఎడపల్లి మండలం జాన్కంపేట్, గ్రామానికి చెందిన బత్తుల నర్సయ్య ఈనెల 29వ తేదీన ఇంట్లో తలకు తీవ్ర గాయమై రక్తపు మడుగులో పడిమృతి చెందిన సంఘటన తెలిసిందే. ఎడపల్లి పోలీసులు తమదైన శైలిలో దర్యాప్తు చేపట్టారు. అతని కొడుకు రాజశేఖర్ పై అనుమానంతో లోతుగా విచారణ చేపట్టగా కొడుకే హంతకుడని తేలింది. మృతునికి వ్యవసాయ భూమి ఉంది,ఆమె ఆభూమిని తన కుమార్తెకు రాసిస్తానని చెబుతుండే వాడని అయితే ఆభూమిని తనకు ఇవ్వాలని కొడుకు రాజశేఖర్ తండ్రిని తరచూ కోరుతుండేవాడు.అయితే ఇదే విషయమై తండ్రి కొడుకుల మధ్య గొడవలు సైతం జరిగాయాని చెప్పారు. చివరకు తన తండ్రి తనకు పొలం రాసివ్వడని పగబట్టిన కొడుకు రాజశేఖర్ పథకం వేశాడు.మంగళవారం రాత్రి తమ ఇంట్లోనే కన్న కొడుకే కూరగాయలుతరిగే పీటతో తండ్రి తల వెనకాల దాడిచేయడంతో తీవ్ర రక్త స్రావమై రక్తపు మడుగులో పడి మృతి చెందాడు. ఏమి ఎరగనట్లు నటిస్తూ తన తండ్రి రక్తపు మడుగులో పడి ఉన్నాడని ఇరుగు పొరుగువారికి తెలపగా అప్పటికే నర్సయ్య మృతి చెందాడు.ఈక్రమంలో పోలీసులు రంగప్రవేశం చేసి కేసు వివరాలు సేకరించడంతో కొడుకే హత్య చేసాడని తేలిందని ఈమేరకు మృతుని కూతురు చెట్పల్లి రాజేశ్వరి పిర్యాదు మేరకు కేసు నమోదుచేసి నిందితున్ని జైలుకు తరలించినట్లు సీఐ విజయ్ బాబు వివరించారు.



**ఫిబ్రవరి 14న సింగల్ విండో (పిఏసిఎస్) పాలకవర్గల కాల పరిమితి ముగియనున్నదని అందుకు మరోమారు పిఏసిఎస్ ల పదవి కాలం పొడిగించవద్దని తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్తో కోరిన ఉండాడి సత్యనారాయణ, అందుకు మహేష్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

## గ్రామస్తులకు ఇబ్బందులకు కలగకుండా చూడాలి

### సింగరేణి అధికారులకు ఎమ్మెల్యే వివేక్ సూచన

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని జైపూర్ మండలం రామారావు పేట గ్రామం నుంచి గోదావరి ఒడ్డున గల పొలాలకు వెళ్లే రోడ్డు రోడ్డు మార్గం విషయమై గ్రామస్తులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి సంబంధిత సింగరేణి అధికారులకు సూచించారు. గురువారం ఆయన గ్రామస్తులు కలిసి గ్రామం నుంచి గోదావరి ఒడ్డున గల పొలాలకు వెళ్లే రోడ్డు రోడ్డు మార్గాన్ని సింగరేణి ఇందారం ఓసిపి డంప్ యార్డ్ కోసం మూసివేసిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గతంలోని గోదావరి రోడ్డునే కొనసాగించాలని గ్రామస్తులు ఎమ్మెల్యేను కోరారు. ఈ విషయమే ఆయన సింగరేణి అధికారులతో చర్చించారు. గ్రామస్తులకు నష్టం కలగకుండా సింగరేణి అధికారులు వేరే చోటు నుండి రోడ్డు వేసుకోవాలని ఆదేశించారు. ఎమ్మెల్యే చొరవతో సమస్య సద్దుమనగడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు ధన్యవాదాలు తెలుపుతూ, శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత ప్రభుత్వ, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999